# ధర్మ సూక్ష్మాలు

బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# ధర్మ సూక్ష్మాలు

## కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య




రచన : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘురావు



ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి, 2025

కాపీలు : 2,000

వెల : రూ. 70/-



పుస్తకముల కొరకు

తటవర్తి వీర రాఘవరావు


తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.

సెల్ : 9440309812

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) జ్ఞానమాల | - | రూ.70/- |
| 3) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 4) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 5) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 6) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 7) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 8) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



# పత్రి గారి పుస్తకములు

| | | |
|---|---|---|
| 1) జ్ఞానరసగుళికలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 2) పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 3) యోగుల సందేశాలు | - | రూ.160/- |
| 4) జ్ఞాన సందేశాలు | - | రూ.160/- |
| 5) పత్రీజీ సందేశాలు | - | రూ.160/- |
| 6) విజ్ఞానసారం | - | రూ.160/- |
| 7) ధ్యానం (పత్రీజీ) | - | రూ.60/- |

# ధర్మ సూక్ష్మాలు

**"నేను చెప్పే సందేశాలు మీ చెవులలో పడిపోయినవి పోగా.. మీ హృదయంలో నాటుకుపోయిన వాక్యాలు మాత్రం మీలో పెను మార్పులు తీసుకువస్తాయి, అందుకే పెద్దలు, బ్రహ్మ వేత్తలు, ఋషులు, యుగాల నుండి సందేశాలు ఇచ్చి వెళ్లిపోతూ వుంటారు, నేను కూడా ఆ పనే చేస్తున్నాను"** అని ఆయన అన్నారు.

ఆయనే కాదు ఇప్పుడు నేను చేసే పని కూడా అదే. ఈ సందేశాలన్నీ వెళ్లిపోయిన వాళ్ళు ఇచ్చినటువంటి సందేశాలు, వాళ్ళు వుండగా వాళ్ళ శిష్యులకు ఇచ్చిన సందేశాలు. ఇది యుగాల నుంచి అలా కొనసాగుతూనే ఉంది, కొనసాగుతూనే ఉంటుంది. వాళ్ళు చెప్పాల్సింది చెప్పి వెళ్లిపోతూ ఉంటారు, మళ్ళీ భూమిమీదకి ఇంకొకళ్ళు వస్తారు, లేదా తయారవుతారు. వాళ్లు చేసిన పని మళ్లీ వీళ్ళు చేస్తూ ఉంటారు, సృష్టిలో ఇది సహజం.

ఈ సందేశం అర్థం ఏమిటంటే? అటువంటి గొప్పవాళ్ళు ఇచ్చే సందేశాలు చెవిలో పడతాయి, కానీ ఈ చెవిలో పడినవన్నీ ఆ చెవిలోంచి బయటకు పోతాయి. అందులో కొన్ని వాక్యాలే హృదయంలో నాటుకు పోతాయి. అలా నాటుకు పోయిన వాక్యాలే వారిలో పెను మార్పులు తీసుకువస్తాయి.

నా జీవితంలో జరిగింది ఇదే, నా జీవితంలో కూడా పెను మార్పులు వచ్చాయి. పత్రిగారు చెప్పినటువంటి మాటలు హృదయంలో నాటుకుపోయాయి. ఆయన ఎక్కడ ఏ సందేశం ఇచ్చినా! ఆ సందర్భం వచ్చేసరికి అది గుర్తొస్తూ ఉంటుంది. మొదట్లో ఆయన ఏమన్నారంటే? 'నువ్వు దేహం కాదు, ఆత్మ' అన్నారు.

ఆ ఒక్క మాట నాలో ఎంతో మార్పు తీసుకొచ్చింది? ఎన్నో వ్యాపారాలు చేసేవాడిని, అన్నీ వదిలేశాను, నా కుటుంబాన్ని వదలడానికి ఇష్టపడేవాడిని కాదు, పిల్లల్ని అందర్నీ బయటికి పంపేశాను, కొన్ని పదవులు ఉండేవి ఆ పదవులన్నీ వదిలేశాను, ధనం సంపాదించేవాడిని, కాని ధన సంపాదన వదిలేసి జ్ఞాన సంపాదన మొదలుపెట్టాను. ఇవన్నీ మార్పు కాకపోతే మరేమిటి?

ఇన్ని రకాల మార్పులు ఎందుకు వచ్చాయి? ఎందుకంటే ఆయన చెప్పిన మాటలు నా హృదయంలో నాటుకుపోయాయి కాబట్టి. మీరు ఇన్నాళ్ల నుంచి ఎన్నో వింటున్నారు, కాని మీలో మార్పులు రావట్లేదు అంటే అవి చెవుల్లో పడి అలాగే వెళ్లిపోతున్నాయని లెక్క. చెవిలో పడడం కాదు, హృదయంలో నాటుకు పోవాలి. గురువు ఒక మాట చెప్పాడు అంటే! ఊరికే సరదాగా చెప్పడు. మనమంతా రోజూ ఉదయాన్నే కాలక్షేపం కోసం కూర్చోవట్లేదు. మన జీవితంలో గొప్ప మార్పులు తెచ్చుకోవడానికే ఇందులోకి వచ్చాం.

అందుచేత కాలక్షేప దృష్టితో వింటే ఉపయోగం లేదు. చెప్పే ప్రతి మాట జాగ్రత్తగా వినాలి, వ్రాసుకోవాలి, ఆలోచించాలి! మహాత్ములు చెప్పినవి హృదయంలో నాటుకు పోతే మీలో కూడా పెను మార్పులు వస్తాయి. మరి నా జీవితంలో కాని, మేడమ్ జీవితంలో కాని ఎన్ని మార్పులు వచ్చాయో! అంటే అందరూ ఆశ్చర్యపోయేంతగా వచ్చాయి, రావాలి కూడా.

మీరు చేసే పనులన్నీ అదే రకమైన పనులు, అదే రకమైన జీవితం. అవన్నీ దేహ సంబంధమైనవి, మనసుకు సంబంధించినవి, ప్రపంచానికి సంబంధించినవి, ఇంకా ఎన్ని జన్మలు అదే రకమైన జీవితం జీవిస్తారు? మనం ఆత్మలం. ఆత్మైన మనం ఇదే జీవితం జీవిస్తే ఉపయోగం ఏమిటి? ఎంత సేపూ భార్య, భర్త, కొడుకు, మనవడు ఈ గోలేనా?

మీరందరూ 350 జన్మలు దాటిన వాళ్ళే. అదే ధోరణిలో జీవిస్తే ఎలా? ఇంకా మార్పు రాకపోతే ఎలా? ఇంకా దేహం నేనన్నట్టు, మనసును పట్టుకుని వేలాడితే ఎలా? ఎంతసేపూ శారీరక సమస్యలు, మానసిక కోరికల కోసమే ప్రయత్నిస్తుంటే ఎలా? నువ్వు దేహం కాదు, నువ్వు ఆత్మవు. నీకు కావాల్సింది జ్ఞానం. ఇది ఎందుకు గ్రహించవు? నువ్వు జ్ఞానం సంపాదించ డానికే ఈ దేహం తీసుకున్నావు.

ఇంకో మహానుభావుడు ఏం చెప్పాడంటే? **"ఈ ఆత్మ మార్గంలో అంటే ఆధ్యాత్మిక మార్గంలో నిష్కామంగా ప్రయత్నిస్తే ప్రకృతి నుంచి సహాయం అందుతుందన్నారు."**

అలాంటి వారి జీవితంలో సమస్యలు, కష్టాలు ఎన్నివున్నా క్రమ క్రమంగా జీవితం సాఫీగా మారిపోతుంది. ఎప్పుడైతే సాఫీగా మారుతుందో సత్వరం గమ్యం చేరుకోగలుగుతారు. అంతే కాదు వారికి అవాంఛిత సిద్ధి కలుగుతుంది అన్నారు, అంటే నీకు కావాల్సినవన్నీ కోరకుండా వస్తాయన్నారు.

ఇప్పుడు ఈ మార్గంలో చాలామందికి చాలా సమస్యలు ఉన్నాయి. కొంతమందికి రోగాలు వుంటాయి, కొంతమందికి భర్త సహకారం వుండదు, కొంతమందికి భార్య సహకారం వుండదు, కొంతమందికి ఆర్థిక సమస్యలు ఉంటాయి, కొంతమందికి పిల్లలతో ఇబ్బందులు ఉంటాయి ఇలా రకరకాలు ఉంటాయి. అవన్నీ వాటంతట అవే పరిష్కారం అయిపోతాయి అని చెప్పారు.

ఆయన ఇంకా ఏమన్నాడంటే?

అజ్ఞానంలో ఉన్నవారు జ్ఞాన సిద్ధుడు అయినటువంటి గురువు వద్ద ఉపదేశం పొందితే.. ఆయన సంకల్ప బలంతో, అనుగ్రహంతో, తమ వ్యధలన్నీ అంటే బాధలన్నీ ఏదో నిగూఢ మార్గంలో సమసి పోతాయని భావిస్తారు.

ఇంకా కొంతమంది మొండి వ్యాధులు నయం అవుతాయని,

పిల్లలు మంచి చదువులు చదువుతారని, పరీక్షల్లో మంచి విజయం సాధిస్తారని, వాళ్ళ  కొడుకుకి కోరిక ప్రకారం ఉద్యోగం లభిస్తుందని, కూతురుకు అనుకూలమైన సంబంధం సులువుగా లభిస్తుందని, ఈ ప్రాపంచిక భోగభాగ్యాలు కలుగుతాయని కూడా అనుకుంటారు.

ఇంకా కొంతమంది గురువుని ఎందుకు పట్టుకుంటారంటే? కోర్టు కేసులో గెలవచ్చని, వాణిజ్య, వ్యాపారాల్లో పురోభివృద్ధి కలుగుతుందని అనుకుంటారు.

ఇంకా కొంతమంది కుటుంబ సమస్యలు సమసి పోతాయని, శని మొదలైన దుష్టగ్రహ పీడ బారి నుంచి తప్పించుకోవచ్చని అనుకుంటారు. ఇలా ఎన్నో పొందవచ్చని గురువును ఆశ్రయించేవారు, అర్థించేవారు లోకంలో ఎంతో మంది ఉన్నారు. అలా వారు గురువుని కోరే విషయాలకు అంతూ పొంతూ ఉండదు. అందుకోసం గురువు ఉపదేశం తీసుకుంటారు.

కానీ గురువు ఉపదేశం అంటే పరమార్థ మార్గం, అంటే ఆత్మ మార్గానికి ప్రవేశమని, దానికి తుచ్ఛాలైన ఈ ఐహిక విషయాలకు ఎలాంటి సంబంధము లేదని వాళ్లకి తెలియదు. ఇలాంటి ఉపకారాలకై గురువును ఆశ్రయించడం చిన్న పిల్లల వ్యవహారం లాంటిది, అసలు అది పారమార్థిక లక్షణమే కాదు.

ఇక్కడ చాలామందికి సందేహం రావచ్చు మా సమస్యలు పోనప్పుడు, కోరికలు నెరవేరనప్పుడు ఇంక మాకు గురువు ఎందుకండి అంటారు?

కానీ ఆధ్యాత్మిక మార్గంలో మీకు మీరుగా నిష్కామంగా ప్రయత్నిస్తే ఖచ్చితంగా సహాయం అందుతుంది, మార్గం సుగమం అవుతుంది. అంతేకాని ఏ ప్రయత్నం చేయకుండా ఏమీ రాదు.

అందుచేత గుర్తుంచుకోండి **“గురువు ఐహిక వాంఛిత అంటే**

**ప్రాపంచిక కోరికల ప్రధాత కాదు. లోకంలోని జనుల భాగ్య విధాత కాడు, వీళ్ళందరి కష్టాలు తీర్చడానికి వచ్చినవాడు కాదు. సద్గురువును ప్రార్థనలతో పీడించడం తప్పు, అలాంటి ప్రార్థనలు చేసే శిష్యుడు గురువు అనుగ్రహానికి పాత్రుడు కాబోడు. గురు శిష్యుల మధ్య ఉన్న సంబంధం కేవలం పారమార్థికమైనది, పారమార్థిక విషయాలకు మాత్రమే అది పరిమితం".**

చాలామంది మన సొసైటీలో ధ్యానంలోకి వచ్చి ఇటువంటి లాభాల కోసమే చూస్తారు. 90% వీళ్లే ఉంటారు, లేకపోతే ఈ ధ్యానంలోకి రారు. లాభాలు కనపడకపోతే ఈ ధ్యానాన్ని కూడా వదిలేసి ఇంకో దాంట్లోకి వెళ్లిపోయేవాళ్లు చాలామంది ఉన్నారు.

మన జూమ్‌లోకి వచ్చే వాళ్ళకి సమస్యలు వుంటే వుండొచ్చు, కానీ వాటిని ఎవరూ ప్రస్తావించరు. నేను చాలా జూమ్‌లు చూశాను అందులో రోగాలు గురించి, కోరికల గురించి, సమస్యల గురించి అడుగుతారు. నిజంగా మన జూమ్ లో పారమార్థికం అంటే ఆత్మ లాభాల కోసం వచ్చిన వాళ్ళే మీరంతా.

అందుకే ఇంత సాధన చేస్తున్నారు, ఇంత శ్రద్ధగా వింటున్నారు, వ్రాసుకుంటున్నారు, చెప్పే దాని గురించి ఆలోచిస్తున్నారు, మీలో మీరు డిస్కస్ చేసుకుంటున్నారు. ఇది మామూలు విషయం కాదు, ఇంకా ఇంకా ఎదగాలని ప్రయత్నం చేస్తున్నారు, చెప్పిన వాటిని గ్రహిస్తున్నారు.

నేను గాని, అమ్మ గాని పత్రి గారితో సమస్యలు గురించి కానీ, ఆర్థిక పరిస్థితి గురించి కానీ ఎప్పుడూ ప్రస్తావించలేదు. నెమ్మది నెమ్మదిగా అన్నీ పరిష్కారమైపోయాయి. అందుచేత వాటిని ప్రకృతికి వదిలేయండి. భగవద్గీతలో చెప్పాడు కదండీ **"అన్ని చింతలు ప్రక్కన పెట్టి నాపై దృష్టి పెడితే నీ యోగక్షేమాలు నేనే చూసుకుంటానని".** అందుచేత ధ్యానం అన్నది మామూలు మార్గం కాదు, ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో ఇందులోకి

రాగలిగారు, వచ్చి ఇందులో ఉండగలిగారు.

ఆయన ఇంకా ఏమన్నాడంటే? **"పనులు చేస్తే పొరపాట్లు జరుగుతాయని పనులే మానేస్తే కర్మ భ్రష్టత కలుగుతుంది"** అన్నారు.

ఈ అభిప్రాయం మీలో చాలామందికి ఉంది. అందుకే క్లాసులు చెప్పమంటే సరిగ్గా చెప్పగలనో? లేదో? అని భయపడతారు. వీడియో ఆన్ చేస్తే.. పిలిచి మాట్లాడమంటారని వీడియోలు కూడా కట్టేసి కూర్చుంటారు. అలా ఎన్ని నెలలు గడిచినా ఇంకా కట్టేసి కూర్చుంటున్నారంటే! భయమే కారణం. అలాగ భయంతో ఉండిపోతే కర్మ భ్రష్టుడవైపోతావ్. మరి ఎప్పుడు నీ లోపాలు సరి చేసుకుంటావు? ఎప్పుడు నిన్ను నువ్వు సంస్కరించుకుంటావు? ఆలోచించు! క్లాసులు చెప్పమంటే చెప్పగలనో లేదో! అని చెప్పడం మానేస్తే ఎప్పటికీ చెప్తారు? ఇంకా ఎన్ని జన్మలు తీసుకుంటారు?

ప్రతి ఒక్కరు జ్ఞానం సంపాదించుకోవాలి, సంపాదించుకున్న జ్ఞానాన్ని అందరికీ బోధించాలి, అందరిని జ్ఞానవంతులుగా చేయాలి. అదే మీరు చేయవలసింది. మీరు ఊర్ధ్వ లోకాలు చేరాలంటే కచ్చితంగా జ్ఞానం బోధించాలి. అక్కడ ఊర్ధ్వ లోకాలు చేరుకున్న వాళ్ళందరూ, క్రింద లోకాల వాళ్ళకి కౌన్సిలింగ్ చేస్తారు.

ఇక్కడ నేర్చుకోకపోతే పైలోకాలకి చేరుకునే అర్హత వుండదు. భూమిమీద ఏమీ చేయకపోతే పైకి వేళ్లాక ఏం చేస్తావు?

ఇక్కడ ఏం చేస్తూ ఉంటావో..అక్కడా అదే చేయాల్సి వస్తుంది. ఈ జీవితం ఎంజాయ్ చేయడానికి, పిల్లల్ని కని పిల్లలతో సరదాగా కాలక్షేపం చేయడానికి కాదు. సృష్టి క్రమంలో అది ఒక పాత్ర అంతే, సృష్టి నడవాలి కాబట్టి పిల్లలు పుడుతూ ఉంటారు, వారికి మళ్లీ పిల్లలు పుడుతుంటారు, సృష్టి అలా నడుసస్తూ ఉంటుంది అంతే.

## ::2::

**"మంచి పని చేయడానికి ఎవ్వరూ కలిసి రారు, ఎవ్వరూ లేకుండా నేను చేయగలనా అని అనుకున్నావంటే... వెంటనే నీలో లోపం వుందని తెలుసుకో! అందుచేత ఇతరులతో సంబంధం లేకుండా నీ పని నువ్వు ప్రారంభించు".**

ఎవరైనా ఏదైనా ఒక మంచి పని చేయాలనుకుంటే వాళ్ళకి సహకరించడానికి ఎవరు ముందుకి రారు, ఇది లోకంలో సహజం. రాకపోవడమే కాదు నిరుత్సాహ పరుస్తారు కూడా. అలా ఒక మంచి పని చేయాలని తలపెట్టినప్పుడు ఎవరూ లేకుండా నేను ఒక్కడినే ఏం చేయగలను? అని నువ్వు అనుకని ఆ పని మానేస్తే కచ్చితంగా నీలో ఏదో లోపం ఉన్నట్టేనని తెలుసుకో అన్నారు.

అందుచేత ఇతరులతో సంబంధం లేకుండా నీ పని నువ్వు ప్రారంభించు అన్నారు. చాలామంది భీమవరం ధ్యాన శిక్షణా శిబిరానికి వెళ్ళాలనుకుంటారు, కానీ వాళ్ళకి సాయం ఎవరూ దొరకక మానేస్తారు. అప్పుడు ఎవరు నష్టపోతారు? ఆలోచించండి! ఒక మంచి పని, ఒక లాభం కలిగించే పని, మనలో మార్పు తీసుకొచ్చే పని, ఎంతో గొప్ప పుణ్యకార్యం అయినటువంటి ధ్యానం చేయడానికే కదా భీమవరం వెళ్తున్నారు.

అక్కడ ఎంతో జ్ఞానం పొందుతారు, అక్కడ ఎంతో మందితో మంచి సాంగత్యం లభిస్తుంది, అది మనలో ఎంతో మార్పు తీసుకొస్తుంది, మన ప్రవర్తన మారుతుంది, మన గుణాలు మారతాయి, మన బుద్ధి బాగా పెరుగుతూ ఉంటుంది, ఆలోచనా శక్తి మెరుగు పడుతుంది, మనసు ఖాళీ అయిపోతుంది, ప్రశాంతంగా ఉండగలుగుతారు.

ఇన్ని లాభాలు కలిగించేటువంటి ఇంత మంచి పని

చేయాలనుకున్నావు. కానీ నేను ఒక్కదాన్నే ఎలా వెళ్ళగలను? అని అనుకుని వెళ్ళడం మానేసావు అంటే నీలో ఏదో లోపం వుందని తెలుసుకో అన్నారు కులపతిగారు. నీలో లోపం లేకపోతే అలా ఆగిపోవు. అలా చాలా మంది నాతో అంటూ వుంటారు, నాకు ఎవరు సాయం రావట్లేదండి, అందుకని రాలేక పోతున్నాను అంటారు. అలాంటి చిన్న కారణంతో ఎంత గొప్ప లాభాన్ని వదులుకోవడానికి సిద్ధపడ్డారు అంటే వాళ్లు ఎంత తెలివి తక్కువ వాళ్ళు.

వయసులో ఉంటే వీళ్ళని ఎత్తుకుపోతారు అనుకోవచ్చు. ముసలోళ్ళని ఎవరుఎత్తుకుపోతారండి? మనం టీవీలో, న్యూస్‌లో చూస్తూ ఉంటాం. ఆ అమ్మాయిని ట్రాప్ చేసి ఎత్తుకుపోయారు, బొంబాయిలో అమ్మేశారు, లేకపోతే దుబాయ్ లో అమ్మేశారు అని చెప్తూ వుంటారు, కాని ఇలాంటి వాళ్ళు వేరు.

అలాంటి వాళ్ళు అంతకుముందు జన్మల్లో స్త్రీగా కానీ, పురుషుడిగా కానీ ఘోరమైన పాపాలు చేశారు. ఎంతో మందిని, ఎన్నో జీవులని బంధించారు. కుక్కలనో, చేపలనో, పక్షులనో వాటిని హింసించారు, నరకం చూపించారు దాని ఫలితంగా ఈ జన్మలో ఆ రకంగా బంధింపబడి నరకం అనుభవిస్తారు, కానీ అందరికీ అలా జరగదు.

అందుచేత ఆ వంక పెట్టి ఎగ్గొట్టారు అంటే మీలో ఏదో లోపం ఉన్నట్టు. మనం చేసేది చాలా గొప్ప పని ఎన్నో జన్మల పుణ్యం వుంటేనే ఈ ధ్యాన మార్గంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఎంతో పుణ్యం వుంటేనే భీమవరం వచ్చి మూడు రోజుల క్లాసులో పాల్గొనగలుగుతారు, ఆ ఫలితం పొందగలుగుతారు. ఏ ఉద్దేశంతో జన్మ తీసుకున్నారో అది సాధిస్తారు.

నాకు పత్రి గారి పరిచయం అయ్యాక ఆయన ఈ ధ్యానం అందరికీ చెప్పమన్నారు. నేను ఈ ధ్యానం చెప్పడానికి వెళ్ళినప్పుడు ఒక్కడినే

ఏం చెప్పను అని మా వాళ్ళని కొంతమందిని రమ్మనే వాడిని. మొదట్లో కొంతమంది వచ్చేవారు, తర్వాత తగ్గిపోయారు.

ఒక్కోసారి వస్తానని చెప్పి బాగా లేట్ చేసేవారు. ఓ ఇద్దరు ముగ్గురిని మాట్లాడుకుంటే ఆ ముగ్గురిని పోగేసుకుని కారు ఎక్కాలి అంటే బాగా లేటు అయ్యేది. ఒక్కోసారి ఎగ్గొట్టేవారు, అప్పుడు నాకు అనిపించింది, అందరితో నేను లింక్ పెట్టుకుంటే నేను అసలు ముందుకు వెళ్ళలేనని అనుకున్నాను.

అప్పటినుంచి  ఎవ్వరినీ పిలవకుండా నా అంతట నేను వెళ్ళడం మొదలుపెట్టా. అలా చేస్తూ చేస్తూ మరి ఈ స్థాయికి రావడం జరిగింది. వాళ్ళు రావట్లేదు వీళ్ళు రావట్లేదు అని మానేస్తే ఎదుగుతానా?

నేనే కాదు మా మేడం కూడా ఒక్కత్తే వెళ్తుంది. ఆవిడ ఆరోగ్యంగా ఉంటే పర్వాలేదు, కాని ఫైర్ యక్సిడెంట్ అయ్యి ఒక రకంగా బాగా వీక్ అయిపోయింది, అయినా సరే ఒకత్తే వెళ్తుంది. మా పిల్లలు అనేవారు ఎవరినైనా సాయం తీసుకుని వెళ్ళవచ్చు కదా? అని. చూడండి వెళ్ళిన చోట మనల్ని ఒకళ్ళని చూడడమే కష్టం, మనతో పాటు ఇంకా కొంతమందిని తోడు తీసుకెళ్తే వీళ్ళందరినీ  చూడాలి అంటే వాళ్ళకు ఎంత ఇబ్బంది!

అందుకే నేను ఎన్ని చెప్పినా కూడా ఎవర్ని తీసుకెళ్ళను. చెప్పడం తేలికే కాని ఆ క్లాస్ ఏర్పాటు చేయడం చాలా కష్టం. మాస్టర్‌ని రిసీవ్ చేసుకోవడం, ఆయనకి ఏ లోటు లేకుండా చూడడం, మళ్లీ ఆయన్ని ఎక్కించి పంపించడం, అందర్నీ పిలవడం, వాళ్ళకి భోజనాలు ఏర్పాట్లు చేయాలి కదా?, ఇన్ని పనులు చేస్తేనే కదా క్లాస్ జరిగేది. అన్ని చేస్తూ వుంటే ఇంకా మనం నలుగురిని తీసుకెళ్లి వాళ్ళకి ఇబ్బంది కలిగిస్తే ఎలా?

అందుకే నేను, మా మేడం ఎవరిని తీసుకెళ్లం. అందుచేత ఒక మంచి పని ప్రారంభించేటప్పుడు ఇతరులతో సంబంధం లేకుండా నీ పని

నువ్వు ప్రారంభించు. నీ ఫలితం కోసం, నీ లాభం కోసం, నీ జ్ఞానం కోసం, ఆత్మైన నీ ఉన్నతి కోసం, నీ ఎదుగుదల కోసం, నువ్వు కృషి చేస్తున్నావు. మనం బోధించేది మన లాభం కోసం కానీ అవతల వాళ్ళ కోసం కాదు.

మీరు చేసే మంచి పని ఇతరులకు లాభం కలిగించేదే కదా? అంతేకాదు అది నీకు కూడా కలిగిస్తుంది. అందుచేత చెప్పిన జ్ఞానం ఆచరించిన వారికి లాభం వస్తుంది, ఆచరించకపోతే ఏ లాభం రాదు. అందుచేత మంచి పని చేయాలనుకున్నప్పుడు ఇతరులతో మనం లింక్ పెట్టుకోకూడదు. మన పని మనం చేసుకునే ప్రయత్నం చేయాలి. చేయగలనా? వెళ్ళగలనా? అని నువ్వు అన్నావంటే నీలో లోపం ఉంది అని తెలుసుకో.

జన్మ ఎందుకు తీసుకున్నావు? ఊరికే కాలక్షేపం చేయడానికా? ఖానా, పీనా, సోనా కోసమా... భూమి మీదకు వచ్చింది? అత్మలైన మీరు వచ్చింది దేనికి? చేయవలసిన పని చేయకుండా వంక పెట్టుకుని ఏమీ చెయ్యకుండా ఉంటే ఎవరు నష్టపోతారు? అందుచేత అర్థం చేసుకోండి గొప్పవాళ్ళు ఊరికే చెప్పరు. ఒకళ్ళతో మనకు సంబంధం లేదు, మంచి పని చేయాలి అంటే ఎవరితోనూ లింకు పెట్టుకోకుండా మన పని మనం చేసే ప్రయత్నం చేయాలి.

**శరీరత్వాన్ని అంగీకరిస్తున్న దృష్టి అజ్ఞానం.**
**పరమాత్మ తత్వాన్ని దర్శించడం జ్ఞానం**
**– కులపతి గారు**

::3::

**“నీకు ఇవ్వబడిన ఒక పనిని చేయకపోతే నీకన్నా ఇంకా బాగా చేసేవారు ఉన్నారని గుర్తుంచుకుని పనులను సరైన పద్ధతిలో చేసుకోవాలి”.**

ఇక్కడ మనం చేయవలసిన పని ఆ సృష్టి నుంచి కానీ, లేకపోతే ఒక సద్గురువు నుంచి కాని, అంతరాత్మ నుంచి కాని అందుతూ ఉంటుంది.

సహజంగా మనసు ఈ ప్రపంచంలో ఉన్న విషయాల మీదే ఆసక్తి చూపిస్తూ ఉంటుంది. ముఖ్యంగా మనసు వల్ల నేను దేహం అనే భావంతో జీవిస్తూ ఉంటారు. కానీ అంతరంలోని ఆత్మ కానీ, సద్గురువు కానీ నువ్వు ఆత్మ అన్న భావంతో  ఆత్మకు లాభం కలిగించే పనులు చెప్తారు.

ఆ పనులు భయంతోనో, లేకపోతే మనసు యొక్క ప్రాబల్యం చేతనో  చేయకపోయినా, ఆ పనులు మానేసి ధన సంపాదనకి ప్రాముఖ్యం ఇస్తూ ఉంటే సద్గురువుల నుంచి, అంతరాత్మ నుంచి, లేకపోతే ప్రకృతి నుంచి ఏదో రూపంలో హెచ్చరికలు అందుతాయి.

పత్రి గారు ఏమిచెప్పారంటే  **“పూర్ణాత్మ తన నుంచి ఒక అంశాత్మను సృష్టి చేసి, ఒక లక్ష్యం నిర్దేశిస్తుంది. నువ్వు మరల పూర్ణ జ్ఞానం సంపాదించుకొని, నా స్థాయికి రావాలి, నేను ఉండే సత్యలోకానికి నువ్వు చేరుకోవాలి అని”** అలా నిర్దేశించి వదిలేయదు, ఎప్పటికప్పుడు సరైన విధంగా నడిపించడానికి ప్రయత్నం చేస్తూ ఉంటుంది.

అందుచేత మనం చేయగలిగినవే మనకి చెప్పబడుతూ ఉంటాయి. అలాగే ప్రకృతి లో కూడా ఎన్నో మార్పులు జరగవలసిన అవసరం ఉంది. సృష్టి ఇంకా ఎదగవలసిన అవసరం ఉంది. అందుచేత దానికి ఎవరు

అర్హులో? ఎవరు చేయగలరో? చూసి వాళ్ళకి ఆ పని ఇవ్వబడుతూ వుంటుంది. అంటే అంతరంలో స్ఫురించబడుతుంది. ఇవ్వబడడం అంటే అక్కడ ఎవరో ఉండి ఇవ్వరు, నీకు స్ఫురిస్తుంది అంతే.

నీకు స్ఫురించినా కూడా ఆ పని మీద నువ్వు శ్రద్ధ పెట్టకుండా, చేయకపోతే అప్పుడు నీకన్నా బాగా చేసేవాళ్ళు కచ్చితంగా ఉంటారు. ఆ అవకాశం వాళ్ళకి వెళ్ళిపోతుంది, ప్రకృతి, లేకపోతే సద్గురువు నిన్ను ప్రక్కన పెట్టేస్తారు. ఇంక నిన్ను గురువు పట్టించుకోడు, అప్పుడు ఎదగకుండా అలాగే వుండిపోతావు.

ప్రకృతి ఈ సృష్టిలో ఎన్నో రకాల మార్పులు తీసుకురావాలని చూస్తూ వుంటుంది. పత్రి గారు చెప్పారు కదా "సృష్టిలో మార్పు అన్నది సహజం, అలా మారుతూనే వుంటుందని". ఆధ్యాత్మికంగానే కాదు, భౌతికంగా, టెక్నాలజీ పరంగా ఇలా ఎన్నో రకాలుగా మొత్తం ప్రపంచంలో అన్నీ మారుతూ వుంటాయి, ఈ మార్పు అన్నది సహజాతి సహజం.

అటువంటి మార్పు భూమిమీద రావాలి అంటే ఈ శరీరం వున్నవాళ్ళు ఆ పనులు నిర్వహించాలి. అందుచేత వాళ్ళకి ఇవి స్ఫురించేటట్టు ప్రకృతి చేస్తూ ఉంటుంది. **"ప్రకృతి ఎవరికి స్ఫురింప చేస్తుంది అంటే? స్ఫురించిన దాన్ని తన స్వార్థానికి ఉపయోగించుకోకుండా లోక కళ్యాణం కోసం ఎవరైతే పాటుపడుతూ ఉంటారో అలాంటి వారికి అందిస్తూ వుంటుంది. వాళ్ళు ఇచ్చింది అందరికీ అందాలి అన్నదే వాళ్ళ ఆశయం".**

పత్రి గారిని నేను గమనించాను ఆయన ఎప్పుడూ ఒకే రకంగా చెప్పరు, కొత్త కొత్తవి చెప్తూ ఉంటారు. ఏదైనా చాలా ఫాస్ట్‌గా తీసుకురావాలని చూస్తూ ఉంటారు. అలా ఆయన జ్ఞానం చెప్పారు, ధ్యాన ప్రచారం అన్నారు, శాకాహారం అన్నారు, పిరమిడ్లు అన్నారు, అలాగే కేంద్రాలు అన్నారు, బెంగళూరు అన్నారు, కడ్తాల్ అన్నారు, పేరవరం అన్నారు ఇలా ఎన్నో

కార్యక్రమాలు అందరిచేత చేయించారు.

అందరి చేత పిరమిడ్లు కట్టించారు, తర్వాత పిరమిడ్ పార్టీ పెట్టించారు, తర్వాత పి.ఎం.సీ తెలుగు ఛానల్ పెట్టించారు. ఒక ఛానల్ తో ఆగిపోకుండా హిందీ, ఇంగ్లీష్, కన్నడ లో ప్రారంభించారు, పుస్తకాలు వ్రాయించారు, మంత్లీస్, అన్ని భాషలో వచ్చేట్టు చూశారు, పుస్తకాలు వ్రాశారు, ఒక దానితో ఆపేయలేదు.

ఆయన 'నాకు పై నుంచి అందేది, అందుచేత ఈ పని నేను చేయిస్తున్నాను' అని చెప్పేవారు. అలాంటి మహానుభావులు కొంతమంది ఈ భూమిమీదకి వచ్చి ప్రయత్నం చేసినప్పుడే ఈ అజ్ఞానంలో ఉన్న మానవులు జ్ఞానాన్ని పొంది మారుతూ వుంటారు.

అందుచేత ప్రకృతి అలా స్ఫురింప చేస్తూ వుంటుంది. అలాగే ప్రతి వాళ్ళకి లోపల ఉన్న ఆత్మ  కూడా వాడు చేయాల్సిన పని స్ఫురింప చేస్తుంది. స్ఫురించినా కూడా వాడు మూర్ఖుడి లాగా చేయకుండా అలా వుండిపోతే నష్టపోయేది వాడే.

అలాగే నాకు కూడా ఎప్పటికప్పుడు స్ఫురిస్తూనే వుంటాయి. అవన్నీ చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాను. ఏ పనైనా ఒక్కడి వల్లే కాదు అని పత్రిగారు అనేవారు. నేను ఒక్కడినే తిరిగితే ప్రపంచమంతా ఎలా అవుతుంది? మీరందరూ కూడా దీంట్లో పాలు పంచుకోవాలని చెప్పారు. అందుకే పత్రి గారు ఏ ఆశయాన్ని మనకి అందించారో అదే ఆశయాన్ని మనం కొనసాగిస్తున్నాం.

అందుచేత ఇది చాలా గొప్ప కార్యక్రమం, సృష్టిలో జరగవల్సిన కార్యక్రమం. నిరంతరంగా ఇది జరుగుతూనే వుంటుంది. ఎందుచేతంటే ఈ సృష్టిలో ఈ ఆత్మలు అలా సృష్టింపబడుతూనే ఉంటాయి. సృష్టింపబడిన ఆత్మలన్నీ ప్రారంభ జన్మల్లో చాలా అజ్ఞానంలో ఉంటాయి. హింస, జీవ

హింస, మాంసభక్షణ, స్వార్థపూరితమైన పనులు, అజ్ఞానంతో కూడుకున్న పనులు ఇలాంటివన్నీ చేస్తూ ఉంటారు.

అలాంటి వాళ్ళందరినీ జ్ఞానవంతుల్ని చేయడమే మనం చేసే ప్రయత్నం. ఈ భూమి మీద అలాంటి వాళ్ళు వుంటారు, వాళ్ళని గైడ్ చేయడానికి, వాళ్ళని సంస్కరించే సద్గురువులు కూడా వస్తూ వుంటారు. కొంతమంది డైరెక్ట్ గా వస్తారు, కొంతమంది భూమి మీదకు వచ్చి సద్గురువులుగా ఎదుగుతారు.

అందుచేత అనేక రకాలుగా ఎవరికైనా సరే ఆ పనులు చెప్ప బడతాయి. అది వారు చేయకపోతే వారికంటే బాగా చేసేవాళ్ళు లోకంలో చాలామంది ఉన్నారు వాళ్ళకి ఇవ్వబడతాయి. ఇటువంటి అవకాశం వచ్చినప్పుడు వాళ్ళు చేయకపోవడం వల్ల తర్వాత చాలా బాధపడతారు.

ఆ పని వారు పూర్తి చేసినప్పుడు ఇంకా మంచి పని, ఇంకా పెద్ద పని మళ్ళీ అప్పచెప్పబడుతుంది, అంటే వాళ్ళు ఎదుగుతున్నట్టు లెక్క. అంతేకాదు ఆధ్యాత్మికంగా చేస్తున్న పనులు నేను చేస్తున్నాను అని మీరు అనుకుంటారు, కానీ మీ చేత చేయించబడుతున్నాయి అన్నది మరచి పోకూడదు. ఇది మీకు అవగాహన అయితే ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఇంకా బాగా ఎదుగుతారు.

ఉదాహరణ:- ఒక ముష్టివాడు ఒక ఇంటికి అడుక్కోడానికి వెళ్ళాడు. ఇంటి ఆవిడ పళ్ళెంలో బియ్యం తీసుకెళ్ళి ఆ ముష్టివాడికి దానం చేసింది. అప్పుడు ఆ పళ్ళెం "ఆ ముష్టి వాడికి నేనే దానం చేశాను అని అనుకుందంట". ఇక్కడ దానం చేసింది పళ్ళెమా? లేకపోతే స్త్రీనా? అంటే కచ్చితంగా స్త్రీయే దానం చేసింది, కానీ పళ్ళెం నేను అని అనుకుంది.

అలాగే ప్రకృతి మన చేత ఇవన్నీ చేయిస్తూ ఉంటే నేను కాబట్టి ఈ పనులు, ఈ సేవలు చేస్తున్నాను అనుకుంటాం. కానీ కొంచెం

ఆలోచించండి! ఆ పళ్ళెం నేను చేస్తున్నాను అని భావించి, ఇంక నేను చేయను అందనుకోండి ఆవిడ ఏం చేస్తుంది? ఇంకో పాత్రతో ఆ బియ్యాన్ని తీసుకొచ్చి దానం చేస్తుంది, అప్పుడు పళ్ళెం ఆ అవకాశం కోల్పోతుంది.

అందుచేత నేను చేస్తున్నాను అనే భావంలో మీరు వుండి, అహంకారం పెంచుకుంటే మిమ్మల్ని ప్రక్కన పెట్టి ఆ పని ఇంకొకరికి అప్పచెప్పబడుతుంది. అప్పుడు మీకు వచ్చిన అవకాశం మీరు కోల్పోతారు. మీరు ఒక్కరే కాదు ఈ లోకంలో ఈ పనులు చేయడానికి సిద్ధంగా ఎంతో మంది ఉన్నారు, నువ్వు కాదంటే ప్రకృతి ఇంకొకళ్ళకి అప్పచెప్తుంది.

అందుచేత ఈ ఆధ్యాత్మిక మార్గంలో అవకాశం వచ్చిన ప్రతీ పని కూడా ఎంతో బాధ్యతతో సరైన పద్ధతిలో చేసుకోవాలని చెప్పారు. గురువు ఉంటే మనల్ని ఎప్పటికప్పుడు సరిచేస్తాడు. గురువే లేకపోతే మనల్ని సరిచేసేవాడు ఎవరు? సరిగ్గా చేస్తున్నవాడు, సక్రమంగా చేస్తున్నవాడు ఎంతో ఎదుగుతాడు, చేయనివాడు వెనక్కి వెళ్ళిపోతాడు.

పత్రిగారు చిన్న చిన్న విషయాల దగ్గర నుంచి సరి చేసేవారు. కూరలు తరగడం, వడ్డించడం, వంట చేయడం, కూరని ఎన్ని ముక్కలు చేయాలి? ఎలా తరగాలి? ఇలా చిన్న చిన్న వన్నీ చెప్తారు. ఇవన్నీ ఎవరికి తెలియవు అనుకునేవాళ్లం. కానీ ఆయన ఒకసారి ఇవే మీరు సవ్యంగా చేయకపోతే పెద్ద పెద్ద జ్ఞాన సంబంధమైన విషయాల్లో ఎంత పద్ధతి లేకుండా ఉంటారు. అందుకే మిమ్మల్ని ఈ చిన్న విషయాల నుంచి సరి చేయడానికి నేను చూస్తూ ఉంటాను అన్నారు.

**"శిష్యుడ్ని సరి చేయడమే గురువు యొక్క లక్షణం. సరైన మార్గంలో పెట్టినప్పుడు ఆ శిష్యుడు అంతు లేకుండా ఎదిగిపోతాడు. ఆ శిష్యుడు కూడా గురువులా తయారవుతాడు".** పత్రి గారు పరిచయం అయినప్పుడు రకరకాల ప్రశ్నలు వేసేవాడిని. తర్వాత తర్వాత నాకు అర్థమైంది మనం

వేయవలసింది ప్రశ్నలు కాదు, ఆయన్ని గమనించి ఎన్నో నేర్చుకోవాలి అని.

ఇంక అప్పటినుంచి ఆయన మన ఇంటికి వచ్చినా, ఎక్కడికి వెళ్ళినా సరే మాట్లాడడం మానేసి ఆయన దగ్గరే కూర్చుని ఆయన ఎవరితో ఎలా మాట్లాడుతున్నారు? ఎవరెవరికి ఎలాంటి పనులు చెప్తున్నారో అన్నీ గమనించేవాడిని, అలా ఆయన దగ్గర చాలా నేర్చుకున్నాను.

ఆ పద్ధతే మనల్ని సరైన దారిలో నడిపిస్తుంది. ఆయన ఏమైనా పలకరిస్తే మాట్లాడేవాడిని, పలకరించకపోతే మాట్లాడకుండా ఊరుకునే వాడిని. ఏది ఏమైనా సరే ఒక్కటే గుర్తుపెట్టుకోండి మన అర్హతను బట్టి మనకి పనులు ఇవ్వబడతాయి, అవి సరైన పద్ధతిలో మనం చేస్తూ వుండాలి. అప్పుడు ఇంకా బాధ్యతైన పనులు మనకు అప్పచెప్పబడతాయి. అవి చేస్తూ ఉంటే ఎంతో ఎదుగుతాం, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు చేరుకుంటాం.


**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

**a) Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subscribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే **www.tst.org.in/videos/** ఓపెన్ అయిన తరువాత **I** లో **Tatavarthy Veera Raghava Rao** పేరు మీద నొక్కండి. **II & III** లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ **Open** అవుతాయి. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

::4::

## "ఈ జన్మ చరితార్థం, సుఖవంతం, అర్ధవంతం కావాలి అంటే భగవంతుని కార్యక్రమాన్ని చేయడానికి దీక్ష వహించాలి".

మనం తీసుకున్నటువంటి ఈ జన్మ చరితార్థం కావాలి. అంటే? చరిత్రలో నిలిచిపోయే విధంగా వుండాలి. అంటే మనం భూమి మీద నుంచి నిష్క్రమించినా కూడా భూమి మీద ఉన్నవాళ్ళు మనల్ని మరచి పోకూడదు, మనల్ని, మన మాటల్ని, మన సందేశాల్ని, మన బోధల్ని ఎప్పుడూ గుర్తుంచుకుంటూ, చెప్పుకుంటూ వుండాలి.

అలా ఎవరి గురించైతే చెప్పుకుంటూ ఉంటారో వారి జన్మ చరితార్థమైనట్టే. ఇప్పుడు చూడండి కులపతి గారు 1980లో చెప్పినటువంటి సందేశాలు ఇప్పుడు మనమంతా చెప్పుకుంటున్నాం. రమణ మహర్షి, వివేకానంద, పత్రి గారు, శ్రీకృష్ణుల వారు, వశిష్టుల వారు, వేదవ్యాసుడు, మహమ్మద్ ప్రవక్త చెప్పిన సందేశాలు కూడా చెప్పుకుంటున్నాం.

ఎప్పుడో యుగాలనాడు చెప్పినటువంటి సందేశాలు కూడా చెప్పుకుంటున్నాం, వాళ్ళంతా చరితార్థులు అయ్యారు. అలా చరిత్రలో నిలిచి పోయే విధంగా ఎవరైతే జీవిస్తారో వాళ్ళ జన్మ చరితార్థమైనట్టే.

అలాగే ఈ జీవితంలో మనం చేసే పనులు మన తర్వాత కొంత మందైనా చెప్పుకోగలగాలి, అనుసరించాలి. అప్పుడు మన జన్మ కూడా చరితార్థమవుతుంది. పుట్టిన ప్రతి ఒక్కడు బ్రతకుతాడు. పుట్టినవి ఏవైనా సరే అంటే 84 లక్షల జీవరాశులు కూడా బ్రతుకుతాయి, తర్వాత నిష్క్రమిస్తాయి. కానీ మనం నిష్క్రమించినా కూడా... తర్వాతి తరాలు మనల్ని మర్చిపోకూడదు, ఆ రకమైన జీవితం జీవించగలగాలి.

అంతేకాదు ఈ జన్మ సుఖవంతం కావాలి. సుఖవంతం అంటే

దుఃఖం లేకుండా ఉండడం, దుఃఖంతో ఉండేటువంటి జీవితం ఎన్ని సంపదలు వున్నా సుఖవంతం కాదు. దుఃఖం లేని జీవితమే సుఖవంతం, అంటే అన్ని రకాల సమస్యల నుంచి బయట పడాలి. ఏ సమస్య వున్నా మీరు దుఃఖంలో ఉన్నట్టే! మీరు సుఖాన్ని పొందలేరు.

అందుచేత కుటుంబంలో గొడవలు జరిగినా, పిల్లలతో సమస్యలు వచ్చినా, అనారోగ్యం పాలైనా, వార్ధక్యం సమస్యలతో బాధపడుతున్నా అది సుఖవంతం కాదు. ఇక్కడ సుఖానికి సంపదలు ముఖ్యం కాదు, దుఃఖం లేకుండా జీవించగలిగితే అదే సుఖవంతమైన జీవితం.

అంతేకాదు అర్థవంతం కావాలి అన్నారు. ఉదయం నుంచి సాయంకాలం దాకా జీవిస్తున్నాం. దానికి ఏమన్నా ఒక అర్థం వుందా? అంటే లేదు. అర్థం పర్థం లేకుండా జీవించడం కాదు, అది అర్థవంతంగా ఉండాలి. 'నువ్వు దేహం కాదు ఆత్మ' అన్నది ఎప్పుడైతే తెలుసుకుంటావో! నువ్వు ఏం చేయాలో నీకు అర్థమవుతుంది. ఆత్మైన నీకు ఒక లక్ష్యముంది, ఆ లక్ష్యానికి అనుగుణంగా నువ్వు జీవిస్తే అది అర్థవంతమైన జీవితం.

నువ్వేదో 100 కోట్లు సంపాదించినా, ఏ దుఃఖం లేకుండా హాయిగా సంసారంలో భార్యా పిల్లలతో జీవించినా, అవార్డులు సాధించినా, ఎన్నో ప్రాపంచిక సేవలు చేస్తున్నా అది అర్థవంతమైన జీవితం కాదు. నువ్వు ఆత్మవు! నీ లక్ష్యం పూర్ణ జ్ఞానం సంపాదించుకుని, పూర్ణాత్మ కావడం. ఆ లక్ష్యం సాధించేదాకా అలా జన్మలు తీసుకుంటూనే వుంటావు. అందుచేత ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని నువ్వు జీవిస్తూ వుంటే నీ జీవితం అర్థవంతంగా వుంటుంది.

నా విషయానికే వస్తే పత్రిగారు పరిచయం అయ్యేదాకా అంటే 53 సంవత్సరాలు అర్థం లేని జీవితమే జీవించాను. నా లక్ష్యానికి ఏమి ఉపయోగం లేని జీవితం జీవించాను. ఎన్నో గొప్ప పనులు చేశాను, గొప్ప

సేవలు చేశాను, గొప్పగా సాధించాను అనుకున్నాను కానీ అవన్నీ ఆత్మకు ఏమి ఉపయోగం లేవు అన్నది పత్రిగారు పరిచయమయ్యాక అర్థమైంది.

నిజం చెప్పాలంటే, పత్రి గారు పరిచయం అయినప్పటి నుంచి జీవించిన జీవితమే అర్థవంతమైన జీవితం. ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని అది సాధించే ప్రయత్నమే ఇప్పుడు నేను, మా మేడం కూడా చేస్తున్నాం. అంతేకాదు ఆత్మలమైన మనం ఒక ప్రణాళికతో భూమిమీదకు వస్తాం, కానీ ప్రణాళికను మర్చిపోయి ఈ ప్రాపంచికమైనటువంటి ప్రలోభాలకు లోనై ఏవేవో చేస్తూ ఉంటాం, అది అర్థవంతమైన జీవితం కాదు.

ఏ ప్రణాళికతో భూమి మీదకు వస్తామో ఆ ప్రణాళికకి అనుగుణంగా జీవిస్తే అది అర్థవంతమైన జీవితం. ఆత్మైన మన ప్రణాళిక ఏముంటుంది? 'ఆత్మ' ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితి పొందాలి, ఉన్న లోకాల్లో నుంచి ఉన్నతమైన లోకాలు చేరుకోవాలి. దానికి అనుగుణమైన ప్రణాళికలు వేసుకుని ఆ రకంగా జీవించగలిగితే అది అర్థవంతమైన జీవితం.

పత్రిగారు ఏమన్నారంటే? "ప్రణాళిక ప్రకారం జీవించినవాడు జీవించినట్టు. జీవించని వాడు మరణించినట్టు" అన్నారు.

మన ప్రణాళిక ఎలా తెలుస్తుంది అంటే? కొంచెం గమనిస్తే తెలుస్తుంది. మీరు కనుక మీ ప్రణాళిక ప్రకారం మీరు జీవిస్తూ వుంటే అంతరాత్మ ఏమీ అనదు. కాని మీ ప్రణాళికకు విరుద్ధంగా మీరు జీవిస్తూ ఉంటే శరీరంలో ఉన్న అంతరాత్మ మిమ్మల్ని హెచ్చరిస్తూ ఉంటుంది. అలాగే తప్పులు చేస్తున్నా, పొరబాటుగా మాట్లాడుతున్నా, సమయాన్ని వృథా చేస్తున్నా, విరుద్ధమైన పనులు చేస్తున్నా, అంతరాత్మ ఊరుకోదు. మనల్ని హెచ్చరిస్తూనే ఉంటుంది, మనకు ప్రబోధిస్తూనే వుంటుంది, దానినే అంతరాత్మ ప్రబోధం అంటారు.

అందుచేత అంతరాత్మని అనుసరించి మీరు జీవించగలిగితే అది అర్థవంతమైన జీవితం అవుతుంది. మనసును బట్టి మీరు జీవించడం కాదు ఆత్మను బట్టి జీవించాలి. ఇది బాగా ధ్యానం చేసే వాళ్ళకి స్పష్టంగా తెలుస్తూ ఉంటుంది. ఆ అంతరాత్మ హెచ్చరికలు ఎవరైతే పాటిస్తూ వుంటారో వారు అర్థవంతమైన జీవితం జీవిస్తారు.

అంతేకాదు ఈ ధ్యాన మార్గంలోకి వచ్చిన మీరు పూర్తిగా దీని మీదే దృష్టి పెట్టి జీవిస్తే మీ ప్రణాళికకు మించి కూడా చేయొచ్చు. మీరు పైలోకాలలో అనుకున్న దానికంటే ఎక్కువ చేస్తూంటే బోనస్ సంపాదించుకున్నట్టే. అప్పుడు చాలా గొప్ప జీవితం అవుతుంది.

అలా మీ జన్మ చరితార్థం కావాలన్నా, సుఖవంతం కావాలన్నా, అర్థవంతంగా ఉండాలన్నా భగవంతుని కార్యక్రమాన్ని చేయడానికి దీక్ష వహించాలని సద్గురు కులపతిగారు బోధించారు.

భగవంతుడు అంటే ఆత్మ, సమస్త జీవరాశులు, సమస్తమూ భగవంతుడే అని మర్చిపోకూడదు. మరి ఆ భగవంతుని కార్యక్రమం అంటే అందరికీ అంటే సమస్త జీవరాశికి మంచి చేయడం, అందరికీ సేవ చేయడం, అందరికీ లాభం కలిగించడం అదే భగవంతుని కార్యక్రమం.

మనం జ్ఞానం పొందాలంటే పత్రిగారు నాలుగు పాయింట్లు చెప్పారు. సాధన, స్వాధ్యాయం, సాంగత్యం, సేవ అన్నారు. సేవ అంటే ఇతరుల ఆత్మలకు లాభం కలిగించేటువంటి పనులు మనం చేయగలిగితే అదంతా భగవంతుని కార్యక్రమమే. ఒక రకంగా చెప్పాలంటే మనందరం కూడా ఆ రకంగానే జీవిస్తున్నాం.

కానీ అది సరిపోదు, ఇంకా ఇంకా చేయాలి, మనం చేయగలం. కానీ ఊరికే కొద్దిగా చేసి తృప్తి పడిపోకూడదు. మీరు ఏ పని చేసినా! నేను చేసే ఈ పని శరీరానికి లాభమా? ఆత్మకు లాభమా? అనే ప్రశ్న

వేసుకోవాలి. శరీరానికి లాభం అయితే దానికి ప్రాముఖ్యం తగ్గించాలి, ఆత్మకు లాభం అయితే దానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. ముఖ్యంగా మీరు తెలుసుకోవలసింది, ఆత్మకు లాభం కలిగించే ప్రతీ పని భగవంతుని కార్యక్రమమే.

ఈ పనులు ఒక దీక్షతో అంటే పట్టుదలతో చేయాలి, ఇప్పుడు మనవాళ్ళు ఎన్నో రకాల కార్యక్రమాలు చేస్తున్నారు. కొంతమంది జ్ఞానం అందించడానికి పుస్తకాలు ట్రాన్సులేట్ చేస్తున్నారు, కొంతమంది టెక్స్ట్ కన్వర్షన్ చేస్తున్నారు, కొంతమంది షార్ట్స్ పెడుతున్నారు, కొటేషన్స్ పెడుతున్నారు, ఇంకా కొంతమంది దీనికి ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఇలా రకరకాలుగా చేస్తున్నారు.

ఇవన్నీ ఆత్మ సేవలే అంటే భగవంతుని సేవలే, ఆత్మకు లాభం కలిగించే పనులే. లోకంలో కొంతమంది పాప కర్మలు, కొంతమంది పుణ్య కర్మలు చేస్తారు. పాప కర్మలు చేస్తే దుఃఖం వస్తుంది. పుణ్య కర్మలు చేస్తే భోగం వస్తుంది. కానీ భగవంతుని సేవలు, ఆత్మ కర్మలు చేస్తే మోక్షమే వస్తుంది, అప్పుడు మన జన్మ చరితార్థం అవుతుంది, అర్థవంతంగా మారుతుంది.

అందుచేత ఖాళీగా వుండొద్దు, సమయాన్ని వృథా చేయొద్దు. మీ సమయాన్ని భగవంతుని కార్యక్రమాలకి అంటే ఆత్మ కార్యక్రమాలకి వెచ్చించండి, కచ్చితంగా మీ జన్మ అర్థవంతం అవుతుంది, మీ కృషి ఎక్కువగా ఉంటే చరితార్థమే అవుతుంది.

**నీ ద్వారా సమాజానికి మేలు జరిగితే,**
**అప్పుడు నీకు మేలు జరుగుతుంది.**
**- కులపతి గారు**

## ::5::

**"పనులు చేయనివాడు తాను చేయకపోవడానికి లాజిక్ చెప్తాడు, కానీ చెప్పవలసింది లాజిక్ కాదు ఆచరించవలసింది 'లా' అంటే ధర్మం".**

ఈ ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చిన తర్వాత నేను ఆత్మని అన్న సత్యం తెలుసుకున్నాం. అందుచేత మన లక్ష్యం జ్ఞానం సంపాదించుకోవడం. ఎంత జ్ఞానం సంపాదించుకుంటే అంత తొందరగా లక్ష్యాన్ని చేరుకుంటాం. ఈ జ్ఞాన సంపాదనకి సాధన, స్వాధ్యాయం, సాంగత్యం, సేవ ఇవి నాలుగు చేయాలని పత్రి గారు చెప్పారు.

ఇవన్నీ తెలుసుకున్నాం కానీ ఆచరణలోకి వచ్చేసరికి కొంతమంది చేస్తున్నారు, కొంతమంది చేయలేకపోతున్నారు. అది చేయలేని వారు చేయలేకపోవడానికి లాజిక్ లు చెప్తారు, అంటే ఏదో కారణాలు, వంకలు చెప్తారు.

వాళ్ళకి జ్ఞాన పరమైన తెలివితేటలు ఉండవు కానీ వారు లాజిక్ లు చెప్పడంలో అపర మేధావులని చెప్పుకోవాలి. సహజంగా ఈ మార్గంలో గురువు దగ్గరికి వెళ్లిన వాళ్ళు కొంచెం వెనకబడినా, అశ్రద్ధ చేస్తున్నా, పొందగలిగికూడా నిర్లక్ష్యం చేస్తున్నా, గురువు హెచ్చరిస్తూనే ఉంటాడు, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తాడు.

కానీ వాళ్ళు ఏం చేస్తారంటే? కారణం ఒకటైతే ఇంకో లాజిక్ చెప్తారు. ఈ విషయంలో వాళ్ళ తెలివితేటలు బాగా ఉపయోగిస్తారు. కానీ కులపతి గారు ఏం చెప్తున్నారంటే? లాజిక్ లు చెప్పి నువ్వు చేయవలసింది చేయకపోతే, పొందవలసిన జ్ఞానం పొందలేవు, సాధించవలసింది

సాధించలేవు, అమూల్యమైన నీ జీవితాన్ని వృధా చేసుకుంటావు, ఇవ్వబడినటువంటి అద్భుతమైన అవకాశాన్ని చేజార్చుకుంటావు అన్నారు.

అందుచేత చెప్పవలసింది లాజిక్కులు కాదు, ఆచరణ ఉండాలి. మీరు చూడండి భీమవరం వచ్చేవాళ్ళు కానీ, ఈ మార్నింగ్ జూమ్‌లో పార్టిసిపేట్ చేసేవాళ్ళకి కానీ, కొంతమందికి సరైన శ్రద్ధ ఉండదు. కాని జ్ఞాన సంపాదనకి శ్రద్ధ అన్నది చాలా ముఖ్యం. ఆ శ్రద్ధ చూపించనప్పుడు గురువు అన్నవాడు కాస్త గుర్తు చేస్తూ ఉంటాడు.

భీమవరం క్లాసులకి, జూమ్ కి రెగ్యులర్‌గా రారు, అంటే ఒకసారి వస్తే ఇంకోసారి రారు. వచ్చేవాళ్ళు రాకపోయే సరికి ఎందుకు రాలేదని గురువు అడగడం సహజం. అలా అడిగినప్పుడు ఏదో ఒక కారణం చెప్తూ వుంటారు. కాని  శ్రద్ధగా పాల్గొన్నప్పుడే ఆ జ్ఞానం పొందగలుగుతారు, లేకపోతే నష్టపోయేది మనమే. ఈ లాజిక్ చెప్పేవాళ్ళకి తాము ఎంత నష్టపోతున్నాము అన్న విషయం తెలియదు.

ఎవరికి వారే ఆ పని ఎందుకు చేయలేకపోతున్నాము అన్నదానికి లాజిక్‌లు చెప్పుకుంటూ ఉంటారు. కానీ ఈ మార్గంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యం వహిస్తే గురువే కాదు అంతరంలో ఉన్న ఆత్మ కూడా అంగీకరించదు. ఎందుకు ఆ పని చేయట్లేదు అని వాళ్ళకి అంతరంలో అనిపిస్తూ వుంటుంది. అప్పుడు ఈ లాజిక్ చెప్పడంలో స్పెషలిస్ట్ అయిన మనసు దానికి ఏదో కారణం చెప్తుంది.

ఆత్మ కూడా ఏమి మాట్లాడదు, హెచ్చరిస్తుంది. వీడు లాజిక్ చెప్పాడు, సరే నువ్వే అనుభవిస్తావ్ అని వదిలేస్తుంది. అంతరంలోని ఆత్మ కానీ, బాహ్యంలోని గురువు కానీ నువ్వు నష్టపోతున్నావు అని హెచ్చరిస్తుంటే లెక్క చెయ్యరు. పైగా మేము నష్టపోతాం మీకెందుకు? అన్నట్టుగా వుంటాయి వాళ్ళ లాజిక్‌లు.

అసలు వున్న సమయమే చాలా తక్కువ, ఎన్నో జన్మలు పాట్లు పడ్డాక చివరికి ఈ మార్గంలోకి రావడం జరిగింది. పత్రీజీ లాంటి గొప్ప గురువును పొందడం జరిగింది, మన లక్ష్యం తెలిసింది. మనం చేయవలసిన పనులు ఏంటో తెలిసాయి. అన్నీ తెలుసుకుని నిర్లక్ష్యం చేస్తే అది ఎంత నష్టం కలిగిస్తుందో ఆలోచించండి!

అనారోగ్యం కారణంగా రాలేకపోవడం అన్నది ఎవరికైనా సహజం. అన్నీ బాగుండి నిర్లక్ష్యం చెయ్యడం అంటే ఇవ్వబడిన అవకాశాన్ని కోల్పోవడం. మనలో ఎక్కువ శాతం మంది వయసు మళ్ళిన వారే వుంటారు. ఒకవేళ మీరు బ్రతికి వున్నా, ఆయుష్షు వున్నా, ఇంద్రియాలు సహకరించాలిగా!

ఇంద్రియాలన్నీ శక్తివంతంగా పని చేస్తున్నప్పుడే మీరు ఏదైనా చేయగలరు, జ్ఞానం సంపాదించుకోగలరు. ఎంతసేపు శారీరకపరంగా సుఖంగా ఉన్నానా లేదా? పిల్లలతో, మనవలతో సరదాలు తీర్చుకుంటు న్నానా, లేదా? అన్న వాటి మీద దృష్టి పెడుతూ వుంటారు. కానీ తనను అంటే ఆత్మను మర్చిపోతూ ఉంటారు. అసలు ఈ జన్మ రావడమే చాలా కష్టం. ఎన్నో వేల సంవత్సరాలు కష్టపడితే ఈ శరీరం దొరికింది. చాలామందికి ఇది అర్థం కావట్లేదు.

మీరు పైకి వెళ్ళాక అక్కడ అర్థమవుతుంది, జీవితాన్ని ఎంత వృధా చేసుకున్నానో అని. ఇంక అక్కడ చేసేందుకు ఏమీ ఉండదు. ఇంకా కొంతమంది జూమ్ లోకి రాకపోవడానికి పెద్ద అడ్డంకి బద్ధకం అంటే లేవలేకపోవడం. ఇంకా చాలా మంది జూమ్ ఆపరేట్ చేయడం రాకపోవడం వల్ల రాలేకపోతున్నారు. ఇవన్ని కొంచెం ప్రయత్నం చేస్తే అధిగమించవచ్చు.

అలాగే కొంతమంది వీడియోలు కట్టేస్తారు. ఎప్పుడో అత్యవసర మైనప్పుడు కట్టేరంటే అర్థం ఉంది. రోజు కట్టడం ఏమిటి? ఇంకా

కొంతమంది మేము వీడియో ఆన్ చేస్తే మీరు మాట్లాడిస్తారేమో అని భయం అంటారు.

చాలామంది భీమవరం వచ్చి వెళ్ళిపోతూ ఉంటారు, పరిచయం కూడా చేసుకోరు, పరిచయం చేసుకోవాలి. ఆ పరిచయం చేసుకున్నప్పుడు కచ్చితంగా ఆ గురువు ద్వారా మీ లోపాలు మీకు తెలియజేయబడతాయి, అవి మీరు ఎదగడానికి ఎంతో దోహద పడుతాయి.

ఎదిగినవాడు గొప్పవాడు. భూమ్మీదకి ఏ ఉద్దేశంతో వచ్చాడో ఆ ఉద్దేశాన్ని నెరవేర్చుకున్న వాడు అవుతాడు, జన్మని సద్వినియోగం చేసుకున్న వాడు అవుతాడు, వాడు అదృష్టవంతుడు. మనకి ఈ జ్ఞానం అందనప్పుడు ఏవేవో చేసామంటే అది వేరు. అందిన తర్వాత, సరైన మార్గంలోకి వచ్చిన తర్వాత వృధా చేయకూడదు. నేను ఎంత నష్టపోతున్నాను అన్నది ఎవరికి వారు ఆలోచించాలి, పరిశీలన చేసుకోవాలి.

అంతరంలో ఆత్మ బోధిస్తూ ఉంటుంది, బాహ్యంలో గురువు బోధిస్తూ ఉంటాడు. ఇన్ని రకాలుగా ప్రకృతిలో మీకు ఏర్పాట్లు ఉన్నప్పుడు మీరు లాజిక్‌లు చెపూ్త కూర్చుంటే ప్రకృతి ఏం చేస్తుంది? అనుభవించు నాయన అంటుంది. మళ్లీ చిన్న కష్టం వచ్చేసరికి ఏంటో నా జీవితం ఇలా అయిపోయిందంటారు. అవకాశాన్ని చేయి జార్చుకొని తర్వాత బాధపడితే ఎవరేం చేస్తారు?

అసలు గురువు దొరకడమే కష్టం. నా విషయానికి వస్తే పత్రి గారి పరిచయం కాక ముందు చాలా తపన పడ్డాను. కొన్ని ఆశ్రమాలకు వెళ్ళాను అలాగే మలయాళ స్వామి ఆశ్రమానికి కూడా వెళ్ళాను. అక్కడ ఆయన మందిరము, ఆ పుస్తకాలన్నీ చూసి, అరే ఆయన ఉన్నప్పుడు నేను లేనే, వుండి వుంటే ఎంత బాగుండునో అని ఎంతో మదన పడ్డాను. చివరికి అందరినీ మించిన గురువు పత్రి గారు లభించారు.

అందుకే అన్నీ వదిలి ఆయన్ని అనుసరించాను. నేను వ్యాపారం చేసుకుంటూ, సంసారం చూసుకుంటూ, ఏదో కొద్ది టైం దానికి కేటాయిస్తే ఈ స్థాయికి రాగలనా? ఇన్ని పుస్తకాలు, ఇన్ని వీడియోలు తీసుకు రాగలనా? అదృష్టం కొద్ది టెక్నాలజీ పెరగడం వల్ల మనం బోధించే జ్ఞానం ప్రపంచానికి అందే అవకాశాలు ఏర్పడ్డాయి.

అందుచేత ఇక నుంచైనా మీరు లాజిక్ లు చెప్పొద్దు. జీవితాన్ని సరైన మార్గంలో పెట్టుకోండి. దేనికైనా ఒక లాజిక్ చెప్పావు అంటే నువ్వు చాలా నష్టపోతున్నావు అని లెక్క.


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

**a)** ప్రతిరోజూ ఉదయం **Zoom** లో **4 to 6.30 a.m. Silence Meditation** మరియు **6.30 to 7.30 a.m.** వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు **Youtube**లో కూడా **Live** ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే **TVR & TRL Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

## ::6::

**"నీకు మంచిదని తోచినది వెంటనే ప్రారంభించాలి, అంతేకానీ చేయవలసిన పని చేయకుండా ఆలోచిస్తూ వుండ కూడదు".**

ప్రతి ఒక్కరికి అది చేయాలి, ఇది చేయాలి అని అనిపిస్తూ వుంటుంది. వాటిలో కొన్ని మనసుకు అనిపించొచ్చు, కొన్ని అంతరంలో ఉన్న ఆత్మ నుంచి కూడా అనిపిస్తూ ఉంటాయి. ఈ ధ్యాన మార్గంలో వచ్చినటువంటి వాళ్ళకి ఎక్కువగా ఆత్మ నుంచి అందేవే అర్థమవుతూ వుంటుంది. ధ్యానంలోకి రాని వాళ్ళకి ఆత్మ నుంచి అందేవి అర్థం కావు, అందుకే మనసు నుంచి అనిపించినవే చేస్తూ వుంటారు.

అందుచేత అలా అనిపించిన వాటిలో ఏదైతే మంచిదని, ఉప యోగకరమని అనుకుంటారో ఆ పని వెంటనే ప్రారంభించాలి. అంతేగాని అలా చెయ్యకుండా ఆలోచిస్తూ కూర్చోవడం కాదు.

ఉదాహరణ: నాకు చిన్ననాటి నుంచి కూడా పుట్టిన రోజులు జరుపుకోవడం మీద అంత ఆసక్తి ఉండేది కాదు. ఈ మార్గంలోకి వచ్చాక కూడా 22 ఏళ్ల నుంచి ఎప్పుడూ జరుపుకోలేదు, ఎవరికీ చెప్పలేదు కూడా. తెలుసున్న వాళ్ళు మెసేజ్‌లు పెట్టారు, కాని దానికి రిప్లైలు కూడా నేనేమి ఇచ్చేవాడిని కాదు.

కానీ మొన్న ఎందుకో మన పుట్టిన రోజు కూడా జరిపితే బాగుంటుంది, దాన్ని ఈ ధ్యానానికి, ఈ జ్ఞానానికి వినియోగిస్తే ఇంకా బాగుంటుంది అని అనిపించింది.

పత్రి గారు కూడా ఈ పుట్టిన రోజులు, ఇవన్నీ మొదట్లో కొంచెం విమర్శించేవారు. శుభాకాంక్షలు ఏంటి? ధ్యానం చేసేవాళ్ళు ఎప్పుడూ

శుభంగానే ఉంటారు. మళ్లీ ప్రత్యేకించి ఈరోజు శుభంగా వుండు అని చెప్పడం ఏంటి? అనేవారు. కానీ తర్వాత ఆయనే పుట్టిన రోజులు చేసుకునే వారు. ఆయన చేసే ప్రతి పనికి అంతరార్థం ఉంటుంది, ఒక కారణం వుంటుంది.

ఆయన ఏం చేసేవారంటే? ఒక్కొక్క పట్టణంలో ఒక్కొక్క పుట్టిన రోజు జరుపుకునేవారు. ఆ పుట్టిన రోజు జరుపుకున్నప్పుడు మామూలుగా కంటే అందరూ ఎక్కువ ఆసక్తిగా వచ్చేవారు. ఆర్గనైజర్స్ కూడా ఆయన పుట్టిన రోజు వేడుకని చాలా ఘనంగా నిర్వహించాలనే ప్రయత్నం చేసేవారు. అది ఎంతో మందికి ఇన్స్పిరేషన్ కలిగించేది.

అప్పుడు అనిపించింది, ఓహో ఈ వంకన కూడా ఈ జ్ఞానాన్ని, ధ్యానాన్ని అందరికీ అందించే అవకాశం ఉందన్నమాట అని అర్థమైంది. ఆయన పిరమిడ్ పార్టీ పెట్టింది కూడా ఏం తెలియక కాదు. ఈ ధ్యానాన్ని, ఈ శాఖహారాన్ని అందరికీ అందించాలన్నదే ఆయన యొక్క తపన. ఆ అవకాశాన్ని బాగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో పిరమిడ్ పార్టీ పెట్టారు.

అలాగే నేను కూడా పుట్టినరోజు నాడు అందరి చేత ఎక్కువగా ధ్యానం చేయించి, ఎక్కువగా ఆ జ్ఞాన సంబంధమైన సందేశాలు ఇస్తూ వుంటే అది చూసి ఎక్కువమంది రావడానికి ఇష్టపడతారు. మామూలుగా వచ్చే వాళ్ళ కంటే కూడా ఎక్కువ వస్తారు. అందుచేత ఆ సందర్భాన్ని అలా ఉపయోగించుకోవాలి అని ఒక వారం రోజుల ముందు నాకు అనిపించింది.

అప్పుడు ముందు మా మేడంతో చెప్పాను. ఏం చేద్దాం అన్నాను? ఇప్పుడు నెల చివరికి వచ్చేశాక రమ్మంటే ఎవరు రాగలరు? ఆల్రెడీ రిజర్వేషన్లు అయిపోతాయి, వచ్చే సంవత్సరం నుంచి చూద్దాం అంది. కానీ ఎందుకో ఆ మాట నాకు అంత నచ్చలేదు. ఏదైనా అనుకున్నది వెంటనే ప్రారంభించాలి కానీ, వాయిదా వేయడం కాదు అని అనిపించింది.

సరే ఎంతమంది వస్తే అంతమందే వస్తారు అని అనౌన్స్ చేశాను. ఏదో రకంగా సగం మంది వచ్చారు. అది అనుకున్నట్టుగా జరిగింది. ఇక్కడ నేను చెప్పేది ఏమిటంటే? ఏదైనా సరే మంచిదని అనుకున్నది వాయిదా వేయకూడదు, ఎవరైనా సరే ఆలోచిస్తూ ఊరుకోకూడదు దాన్ని ఆచరించే ప్రయత్నం చేయాలి.

ఈ మార్గంలోకి వచ్చాక చాలామంది ఈ మార్గంలో సేవలు చేస్తున్నారు, ఎవ్వరు చేయగలిగింది వాళ్ళు చేస్తున్నారు. సహజంగా మీకు ఆత్మ నుంచి సంకేతాలు అందుతూ ఉంటాయి, మీరు చేయగలిగినవే మీకు అందుతూ ఉంటాయి. మనసు నుంచి అనిపించేవి వేరు, ఆత్మ నుంచి అనిపించేవి వేరు. మనసు నుంచి ప్రాపంచికమైనవి అందుతూ ఉంటాయి, ఆత్మ నుంచి ఆధ్యాత్మికమైనటువంటివి అందుతూ ఉంటాయి.

అందుచేత మీకు అనిపించింది ఆధ్యాత్మికం అయితే ఆత్మ నుంచి అందింది అని తెలుసుకోండి. ఆత్మ అంటే భగవంతుడు, ఆయన నువ్వు చేయగలిగినవే అందిస్తూ ఉంటాడు. అది కొంచెం తేలిక అవ్వచ్చు, కష్టం అవ్వచ్చు ఏదైనా సరే నువ్వు ప్రారంభించాలి.

ఈ ఆధ్యాత్మిక మార్గంలో మీరు ఎదగాలన్నా, మీ జ్ఞానం పెంచుకోవాలన్నా కొంచెం కష్టపడాలి. మీకున్న సమయం కొంత దానికి కేటాయించుకోవాలి, దృష్టి దాని మీద పెట్టి కొంచెం కృషి చేస్తే మీరు బాగా ఎదుగుతారు.

మన వాళ్ళు క్లాసులు చెప్తున్నప్పుడు ఒక్కొక్కరిలో నాకు ఒక్కొక్క చిన్న లోపం కనిపిస్తుంది. అవన్నీ మీరు సరిచేసుకుంటే, అవి మీలో లేకుండా చూసుకుంటే కచ్చితంగా చాలా తొందరగా ఎదుగుతారు. ఎప్పుడు అలా ఉండరు, ఇక్కడ ఎన్ని సంవత్సరాలు అయ్యింది అన్నది కాదు మీ ప్రయత్నం, మీ కృషే ముఖ్యం.

మీరు ఏం చేయాలన్నది గురువే చెప్తూ వుంటాడు, అందుకే గురువుని ఫాలో అవ్వాలి. కారణం అవతార్ మెహర్ బాబా వారు కూడా

చెప్పారు. ఇంట్లో వుండి నీ సాధన నువ్వు చేసుకోవచ్చు, నీ ప్రయత్నం నువ్వు చేయొచ్చు కానీ ఎక్కడో అక్కడ ఆగిపోతావు. ఆగిపోయిన సంగతి కూడా నీకు తెలియదు, ఆధ్యాత్మికంలో ఆ భూమికని దాటలేవు. అందుచేత గురువు యొక్క సహాయం ఉన్నప్పుడు నువ్వు కచ్చితంగా చాలా తొందరగా ఎదగ గలుగుతావు అంటారు.

అందుచేత ఆ సద్గురువును ఆశ్రయించి ఆయన చెప్పిన సూచనలు, సలహాలు పాటిస్తూ ఉంటే చాలా ఫాస్ట్ గా ఎదుగుతాం. నేను చిన్నప్పుడు టెన్నిస్ ప్రాక్టీస్ చేసేవాడ్ని. నా కంటే సీనియర్లు కొంతమంది నేను ఆడేటప్పుడు కొన్ని టిప్స్ చెప్పేవారు. ఆ టిప్స్ దృష్టిలో పెట్టుకొని ప్రాక్టీస్ చేస్తే తొందరగా ఎదిగినట్టు అర్థమయ్యింది. ఏమీ లేకుండా ఊరికే బండగా మనంతట మనం ఆడితే ఇంప్రూవ్మెంట్ వుండదు. అందుచేత ఏది నేర్చుకోవాలన్నా సరే గురువు అవసరం వుందని తెలుసుకోవాలి.

ఆధ్యాత్మికంలో కోచ్ ఎవరు అంటే సద్గురువు. ఆయనకు నువ్వు ఎక్కడ ఆగిపోతున్నావు? ఎక్కడ తడబడుతున్నావు? ఎక్కడ నిన్ను నువ్వు సరి చేసుకోవాలి? ఇవి ఆ గురువుని అనుసరించినప్పుడు తెలుస్తూ వుంటాయి. చాలామంది ఊరికే గంటో, రెండు గంటలో ధ్యానం చేస్తే సరిపోతుంది అనుకుంటారు.

చాలామంది ధ్యానం ఎందుకు చేస్తున్నారు? ఏ ఉద్దేశంతో చేస్తున్నారు? ఏది పొందడం కోసం చేస్తున్నారు అన్నది ఆలోచించరు. అందుచేత ఒక గురువు గైడెన్స్ లో చేసింది వేరు, ఏమీ లేకుండా వాళ్ళంతట వాళ్ళు చేసుకున్నది వేరు. అందుచేత సరైన గురువు గైడెన్స్ లేకపోతే ఎన్ని సంవత్సరాలైనా వాళ్ళు అలాగే ఉండిపోతారు. సరైన గైడెన్స్ ఉంటే పర్ఫెక్ట్ మాస్టర్ అవుతారు.

పత్రి గారు చెప్పిన 18 ఆదర్శ సూత్రాల్లో 12వ సూత్రం ఏమిటంటే? **"ధ్యాని ధ్యానిగా ఉండిపోకూడదు, ధ్యాని మాస్టర్ గా ఎదగాలి"** అన్నారు.

సద్గురువులు ఎంతో అనుభవ జ్ఞానం ఉన్నవాళ్ళు, వాళ్ళు ఎన్నో జన్మల్లో ఎంతో నేర్చుకున్నవారు. నేను హిమాలయ యోగులు పుస్తకాలు చదువుతున్నప్పుడు తెలుసుకున్నది ఏమిటంటే? ఆ యోగులు తిరుగు తున్నప్పుడు, ఎక్కడ ఎవరు గొప్పవారని వాళ్ళకి తెలిసినా, వాళ్ళ దగ్గర కొన్నాళ్ళు ఉండేవారు. ఒకవేళ వాళ్ళకి మించింది ఆయన దగ్గర ఏమీ దొరకకపోతే మళ్ళీ ఇంకో చోటకి వెళ్లి నేర్చుకునేవారు.

అదృష్టం కొద్ది మనకి పత్రి గారు లభించారు. ఈయన లభించినప్పుడు నేను అనుకునేవాడిని ఈయన దగ్గర ఉన్నదంతా నేర్చుకుంటేనే కదా మనం ఇంకొకళ్ళ దగ్గరికి వెళ్ళాలి. ఈయన దగ్గర నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది అన్నది అర్థం అయ్యింది. ఆయన వ్రాసిన తులసి దళం పుస్తకం చూస్తేనే ఆయన గొప్పతనం తెలుస్తుంది. ఆయన ఉపనిషత్తుల్లో నుంచి, పురాణాల్లో నుంచి గొప్ప గొప్ప వాళ్ళ నుంచి గ్రహించినవన్నీ కూడా సూక్ష్మీకరించి మనకి ఇవ్వడం జరిగింది.

అందుచేత ప్రతి ఒక్కరు మాస్టర్ అవ్వాలన్నదే నా ఆశయం. నా ప్రయత్నంతో పాటు మీ శ్రద్ధ, కృషి కూడా ఉండాలి. నేను ఎంత చెప్పినా మీ ప్రయత్నం లేకపోతే ఉపయోగం వుండదు.

అందుకే రమణ మహర్షి గారు "గురువు కంటే గురి ముఖ్యము" అన్నారు. గురువు చెబుతాడు, చెప్పిన దాని మీద నీకు గురి లేకపోతే ఉపయోగం లేదు. అందుచేత ఆధ్యాత్మికంగా ఎదిగే ప్రయత్నం చేయండి. మీరు తలపెట్టిన కార్యం వెంటనే చేయండి ఆలోచిస్తూ కూర్చోకండి.

**నాకు పరబ్రహ్మ కావాలి అన్న వాడికి ఏనాడూ పరబ్రహ్మ అందలేదు. ఎదుటి వారిలో పరబ్రహ్మను చూసి సేవ చేసిన వారందరికీ పరబ్రహ్మ అందుతాడు.**

**- కులపతి గారు**

## ::7::

**"నాకు తెలియక ఈ పని చేశాను అన్నా కూడా ఆ పనిని చేసినట్లే. నిద్రపోయినా తేలు కుడితే నొప్పి పుడుతుంది, నిద్ర పోయావు కాబట్టి నొప్పి కలగకుండా వుండదు".**

ఎందుచేతంటే చాలామంది తప్పులు చేస్తారు, పొరబాట్లు చేస్తారు. ఎందుకు ఈ పని చేశావంటే? నాకు తెలీదు అనే మాట సింపుల్‌గా అనేస్తారు. మాంసాహారం తినేవాళ్ళని ఎందుకు తిన్నారు? హింస ఎందుకు చేశారంటే? నాకు తెలియదు, నాకు ఎవరూ చెప్పలేదు అని చెప్తారు. కానీ కులపతి గారు ఏమంటున్నారంటే నాకు తెలియదని నువ్వు చేసినా దాని ఫలితం అనుభవించాల్సిందే అన్నారు.

నువ్వు నిద్రపోయినప్పుడు తేలు కుడితే నొప్పి లేకుండా వుంటుందా? నేను నిద్రపోయాను నాకేం తెలియదు అంటే కుదరదు, ఇదీ అంతే. ఇప్పుడు మనకి లోకంలో చూస్తే ఎంతో మందికి ఎన్నో సమస్యలు, ఎన్నో రకాల కష్టాలు, రోగాలు వస్తున్నాయి, వాళ్ళకి ఎందుకు వస్తున్నాయో కూడా తెలియదు. మన జీవితంలో ఏది జరిగినా గతంలో మనం చేసిన దాన్ని బట్టే జరుగుతూ ఉంటుంది.

మనల్ని సృష్టించిన ఆ పూర్ణాత్మ గాని, సృష్టికర్త గాని సృష్టి చేసి ఊరికే అలా వదిలేయలేదు. ఈ సృష్టి నియమాలు గురించి, సృష్టిలో వున్నటువంటి ధర్మాల గురించి ఎన్నో రకాలుగా తెలియపరచడానికి ప్రయత్నాలు చేస్తూనే వుంటారు. మరి ఎంతో మంది పెద్దలు, పండితులు, యోగులు భూమిమీదకు వచ్చి మన పత్రిగారిలా ఊరూరు తిరిగి మరీ ఈ సృష్టి నియమాల గురించి చెప్తూ ఉంటారు.

అంతేకాదు ఆ పూర్ణాత్మే అంతరాత్మ రూపంలో మనం చేయకూడని

పనులు చేస్తుంటే హెచ్చరిస్తూ ఉంటుంది. మీరు చిన్న తప్పు చేసినా అంతరాత్మ నుంచి మీకు సందేశం అందుతూ ఉంటుంది. నాకు తెలియదు అని వంక పెట్టి ఊరుకుంటే నష్టపోయేది మీరే. నిజంగా మన అదృష్టం కొద్ది పత్రి గారు వచ్చి మనందరికీ తెలియని ఎన్నో విషయాలు బోధించారు. అవి తెలియకపోవడం వల్లే అవి చేసి ఎంతో నష్టపోతున్నారు. అలా నష్టపోకుండా ఉండడం కోసమే అలాంటి సద్గురువులు భూమిమీదకు వచ్చి సందేశాలు ఇస్తారు.

సాధారణంగా కొంతమంది గురువులు వాళ్ళ దగ్గరికి వచ్చినప్పుడే సందేశాలు ఇస్తూ ఉంటారు. కానీ పత్రిగారు అలా కాదు, ఊరూరు తిరిగి రాష్ట్రాలు, దేశాలు కూడా తిరిగి ఈ సందేశాలు ఇవ్వడం జరిగింది. ఆయన సభలకి ఎన్నో వేల మంది వస్తూ ఉంటారు. ఈ సభల్లో చేయకూడని పనుల గురించి, చేయవలసిన పనులు గురించి చాలా సింపుల్ గా చెప్తారు.

తెలివైనవాడైతే అవి అర్థం చేసుకుని ఆచరిస్తాడు. తెలివి తక్కువ వాడు తనకు నచ్చినట్టు చేస్తాడు, తర్వాత అనుభవిస్తాడు. కష్టం వచ్చినప్పుడు నాకు ఈ కష్టం ఎందుకు వచ్చిందని లబోదిబోమంటాడు.

సృష్టి ధర్మం ఏమిటంటే? "పత్రి గారు మనల్ని ఎలా తయారు చేశారో! మనం కూడా కొంతమందిని అలా తయారు చేయాలి. ఇప్పుడు నేను చేసే ప్రయత్నం కూడా అదే, ధ్యానం, జ్ఞానం చెప్పడం కాదు, ధ్యానం, జ్ఞానం చెప్పగలిగే వారిని తయారు చేయాలి".

మీరూ నాలా ఎదగాలి, పత్రి గారు ఏ పని అయితే చేశారో అదే ఇప్పుడు నేను, మేడం చేస్తున్నాము, మళ్లీ రేపు మీరు చేయాలి. పత్రి గారు "ఇది నా ఒక్కడి వల్ల అయ్యేది కాదు, అందరూ దీంట్లో భాగస్వాములు అయితేనే ప్రపంచంలో ఇది సాధించవచ్చు" అనేవారు. ఆయన తన లాంటి వాళ్ళని కొంతమందిని తయారు చేసి నిష్క్రమించారు.

అందుకే ఇప్పుడు ఈ సొసైటీ అలా వైభవంగా కొనసాగుతూనే

ఉంది. సహజంగా అంతటి గురువు నిష్క్రమిస్తే ఆ సొసైటీ ఆగిపోవాలి, కాని అలా జరగలేదు. ఆయన వేసిన పునాదులు అంత గట్టిగా వున్న మూలానే అన్ని రకాల పనులూ చేసేవాళ్ళు ఉన్నారు. అందుచేతే ఈ సొసైటీ ఇలా కొనసాగుతూ ఉంది.

సృష్టిలో ఈ భూలోకం కాకుండా భువర్లోకము, సువర్లోకం, జనాలోకం, మహాలోకం, తపోలోకం, సత్యలోకం అనే ఆరు లోకాలు వున్నాయి. జనాలోకం పైన మూడు లోకాలు ఉన్నాయి, జనాలోకం క్రింద మూడు లోకాలు ఉన్నాయి. ఈ జనాలోకం కింద ఉండే వాళ్ళంతా తప్పులు పాపాలు చేస్తారు. ఎందుకు చేస్తారంటే వాళ్ళకి సృష్టి ధర్మాలు, సృష్టి నియమాలు, సృష్టి సిద్ధాంతాలు ఇవేమీ తెలియకపోవడం వల్ల.

"జనాలోకం దాటిన వాళ్ళంతా ఇవన్నీ తెలుసుకుని, మాస్టర్లుగా ఎదిగి ఈ క్రింది లోకాల్లో ఉన్న వాళ్ళకి బోధిస్తారు. అందుచేత జనాలోకం పైన ఉండేవాళ్ళు బోధకులు, జనాలోకం క్రింద ఉండే వాళ్ళంతా సాధకులు. ఇప్పుడు నా ప్రయత్నం ఏమిటంటే? మీరందరూ సాధకుల స్థాయి నుంచి బోధకులుగా అవ్వాలనే. జనాలోకం క్రింద ఉన్న మీరు జనాలోకం పైకి చేరుకోవాలనే.

శరీరం వదిలిన తర్వాత పైకి వెళ్ళి వారికి జనాలోకంలో కౌన్సిలింగులు జరుగుతూ వుంటాయి. ఎవరు చేస్తారంటే? ఆ జనాలోకం పైన వున్నటువంటి ఊర్ధ్వ లోకవాసులు వచ్చి ఈ బోధలు చేస్తూ ఉంటారు. వీళ్ళు చేయవలసినవి, చేయకూడనవి చెప్తూ, సరి చేసుకోండి అని చెప్తారు. నువ్వు ఈ పనులు చేస్తే నరకం అనుభవించాల్సి వస్తుంది. ఈ పనులు చేస్తే నువ్వు ఇంకా గొప్ప లోకాలకి చేరుకుంటావు, మాలా తయారవుతావు అని చెప్తూ ఉంటారు.

ధ్యానం గురించి చెప్పేవాళ్ళు మన సొసైటీలో చాలామంది వున్నారు. ధ్యానం పర్ఫెక్ట్ గా చెప్పగలిగిన వారిని తయారు చేయడం చాలా

ముఖ్యం. ఒక మాస్టర్ 10వేల మందిని తయారు చేయగలిగే సామర్థ్యం ఉన్నప్పుడు ఆయన పదివేల మందినే చేస్తాడు. కాని ఆయన లాంటి వాళ్లని ఇంకో పది మందిని తయారు చేస్తే లక్ష మంది తయారవుతారు.

అందుచేత మాస్టర్లని తయారు చేయడం అన్నది కూడా చాలా ముఖ్యం. నేను మొదటి నుంచి అదే ఉద్దేశంతో ఉండేవాడిని. నేను ఇంకోటి కూడా అనేవాడిని మనం చందాలు ఇవ్వడం కాదు. చందాలు ఇవ్వగలిగే వాళ్ళని కొంతమందిని తయారు చేస్తే దానికి పదింతలు వస్తూ ఉంటుంది అని. ఓ లక్ష రూపాయలు ఇచ్చావు బాగానే ఉంది. లక్ష రూపాయలు ఇవ్వగలిగిన వాళ్ళని 10 మందిని తయారు చేయి 10 లక్షలు వస్తుంది.

ఎందుకు ఇలా అందరూ మాస్టర్లు కావాలి అంటే? లోకంలో తెలియక తప్పులు, పాపాలు చేస్తున్నారు. తర్వాత అనుభవిస్తారు. అలా తరతరాల నుంచి ఆ తప్పులే ఆచారంగా చేసుకుంటూ వస్తున్నారు. మీరు కావాలంటే చూడండి ఇంటికి ఎవరైనా వచ్చినా, పండగ వచ్చినా ఆ కోళ్ళను, మేకలను చంపుతున్నారు.

సంక్రాంతి పండగ పేరు చెప్పి ఉభయ గోదావరి జిల్లాలకి కోడి పందాల కోసం ఎంతోమంది భారి ఎత్తున వస్తున్నారు! అన్ని జిల్లాల నుంచి ఎన్నో లక్షల మంది వస్తారు. వీళ్ళు ఆ కోళ్ళు దెబ్బలాడుకుంటుంటే చూసి వినోదిస్తున్నారు. వాటికి కత్తులు కట్టి అవి పొడుచుకుంటుంటే వీళ్ళు ఎంతో ఆనందిస్తున్నారు, సంబరపడుతున్నారు. రెండు జీవుల్ని హింస పెట్టి సంబరపడడం ఏమిటి? వినోదించాలంటే ఎన్ని రకాల వినోదాలు లేవు? ఈ రకంగానే వినోదించాలా?

అలాచేస్తే దాని ఫలితం తర్వాత అనుభవించాల్సి వస్తుంది. ఎంజాయ్ చేసినప్పుడు బాగానే ఉంటుంది. మనం కుస్తీ పోటీలు, కుంగ్‌ఫూలు, బాక్సింగ్లు ఇలాంటివి ఎన్నో చూస్తున్నాం. వాళ్ళు కొట్టుకుంటూ ఉంటే రక్తాలు కారుతూ ఉంటే చుట్టూ ఎంతమంది చూస్తూ వినోదిస్తారు.

అందుచేత ఇలా వాటిలో పాల్గొన్న వాళ్ళు ప్రకృతి నియమాల ప్రకారం ఎన్నో రకాలుగా ఆ హింస తాము కూడా అనుభవించాల్సి వస్తుంది.

వాళ్ళ దగ్గరికి వెళ్లి మనం చెప్తే అక్కడేమి వినరు. కానీ తర్వాత ప్రశాంతంగా ఉన్నప్పుడు చెప్తే మాకు తెలీదు అంటారు. కానీ కులపతి గారు ఏమంటున్నారంటే నాకు తెలియక ఈ పని చేశాను అన్నా అది చేయనట్టు కాదు, చేసినట్టే అన్నారు.

మనం క్లాసులో మాంసాహారం తినొద్దు అని చెప్తే కొంతమంది ఏమనుకుంటారంటే? అనవసరంగా ఈ క్లాస్ కి వచ్చాను రాకుండా వుంటే బాగుండును అనుకుంటారు. వాడేదో ఒక పూర్వజన్మ పుణ్యం ఉండబట్టి క్లాస్ కి వచ్చి ఈ విషయాలు తెలుసుకున్నాను అనుకోడు. ఆ పూర్వ జన్మ సుకృతం వల్ల రాగలిగాడు, తెలుసుకున్నాడు, సరి చేసుకోవాలి, మూర్ఖంగా ఉంటే నష్టపోయేది వాడే.

ప్రకృతి ఎన్నో రకాలుగా తెలియపరుస్తూ ఉంటుంది. ఆ రకంగా ఇది తెలియపరిచింది అని సరిచేసుకోకుండా కష్టాలు వచ్చాయని దేవుడిని నిందిస్తారు. నేను ఏమి చేయలేదు, అమాయకుడిని, నాకు ఎందుకు వచ్చాయి ఈ కష్టాలు? అని ఎంతో బాధపడతారు. ధర్మ సూక్ష్మాలు, సృష్టి నియమాలు తేలిగ్గా తెలుసుకోవాలి అంటే సులువైన మార్గం మీ అంతరాన్ని మీరు గమనించుకోగలగడం. అంతరంలో ఉన్నటువంటి ఆత్మ ప్రబోధాలు మీరు తెలుసుకోవాలి. దానికి మీరు చేయవలసినవి రెండే సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి, “శ్వాస మీద ధ్యాస” వుంచి ధ్యానం చేయాలి.

ధ్యానం చేసే కొద్ది నీ మనసు శుద్ధమై సాత్వికంలోకి రావడమే కాదు మీ బుద్ధి కూడా సరిగ్గా  పనిచేస్తుంది, మిమ్మల్ని సరైన విధంగా నడిపిస్తుంది, మీ చేత తప్పులు చేయనివ్వదు. అప్పుడు మీ భవిష్యత్తు చాలా బాగుంటుంది. ఈ ధ్యానం అన్నది మనల్ని మనం సంస్కరించు కోవడానికే,తప్పులు చేయకుండా ఉండడానికే.

నీలో ఉన్న ప్రతి తప్పు సరి చేసుకోవడమే ఆధ్యాత్మికంగా ఎదగడం. ఎన్నో చెడు లక్షణాలు, చెడు పనులు, చెడు మాటలు, చెడు అలవాట్లు, చెడు తిండ్లు ఉంటాయి. ఇలా ఎన్నో ఉన్నాయి ఇవన్నీ నష్టం కలిగించేవే. నిజంగా మనమంతా చాలా అదృష్టవంతులం, అవన్నీ తెలుసుకుంటున్నాం, సరిచేసుకునే ప్రయత్నం చేస్తున్నాం. కచ్చితంగా మన భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుంది.

ఇదే జీవితం అనుకుంటున్నారు. ఇక్కడితో జీవితం అయిపోదు. శరీరం వదిలిన తర్వాత పైలోకాలకి వెళ్తాం అక్కడో జీవితం వుంటుంది. దాని తర్వాత మళ్ళా భూమి మీదకి వస్తాం... అదో రకమైన జీవితం. ఈ జీవితము బాగుండాలి, పైకెళ్ళాక ఆ జీవితం బాగుండాలి, మరల ఇంకో జన్మ తీసుకున్నప్పుడు అదీ బాగుండాలి, వాడు గొప్పవాడు.

మనం తప్పులు పాపాలు చేస్తే క్రింద లోకాల్లోనే వుంటాం. అంతేకాదు మళ్లీ భూమి మీదకి వచ్చినా అలాంటి దుర్భరమైన జీవితాలు, జన్మలు మనకు లభిస్తాయి. ఇవాళ ఎంతో మంది ఎన్నో రకాలుగా నరకం అనుభవిస్తున్నారు.

మనం గమనిస్తే అమెరికాలో లాస్ ఏంజెల్స్ పరిస్థితి ఎలా వుందంటే? కొన్ని లక్షల మంది కోట్ల ఆస్తులు కోల్పోయారు. అంతకుముందు అపర కోటీశ్వరులు ఇప్పుడు అపర బికారులు అయిపోయారు. చేసుకున్నది అనుభవించడమే నాకేం తెలియదంటే కుదరదు. ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు అవ్వడం అంటే ఇదే.

మనకి అలాంటి పరిస్థితి రాకూడదంటే అలాంటి ఘోరమైన జీవితం ఉండకూడదంటే జీవించే విధానం సరైన విధంగా వుండాలి, సృష్టికి అనుగుణంగా జీవించాలి. సృష్టి నియమాలకు, సృష్టి ధర్మాలకు అనుగుణంగా మనం జీవించగలగాలి, అంతే తప్ప నాకు తెలియదు అంటే కుదరదు అనుభవించాల్సిందే.

::8::

## "నీ కర్తవ్యాన్ని అంటే చేయవలసిన పనిని అనేక రూపాలలో భగవంతుడు ఆజ్ఞాపిస్తూ ఉంటాడు".

మనం ఎప్పుడూ కూడా ఒక విషయం మరచిపోకూడదు. "మనమంతా దేహాలం కాదు, ఆత్మలం." ఇది మర్చిపోతే ఏదీ అర్థం కాదు. ఆత్మలమైన మనం ఒక పూర్ణాత్మ నుంచి సృష్టింపబడ్డాం, అంటే మనందరికీ తండ్రి ఆయనే. ఆ పూర్ణాత్మ మనల్ని సృష్టించి, నువ్వు నా స్థాయికి ఎదగాలనే లక్ష్యాన్ని మనకు నిర్దేశించి మన వెన్నంటే ఉంటుంది.

భూమి మీదకి వచ్చిన మనకి ఇవన్నీ తెలియవు. అందుచేత ఆయన మనకి ఏం చేయాలో ఎప్పటికప్పుడు ఆజ్ఞాపిస్తూ వుంటాడు, అంటే స్ఫురింప చేస్తూ ఉంటాడు. మీకు ఏవైనా కొత్త విషయాలు అంటే ఇలా చేయాలి, ఇలా నడుచుకోవాలి, ఇలా వెళ్ళాలి అని స్ఫురించాయి అంటే ఆ భగవంతుడు ఆజ్ఞాపించినట్లు లెక్క.

అంటే ఆయన మనల్ని సృష్టి చేసి గాలికి వదిలేయలేదు. ఎప్పటికప్పుడు మనకి సూచిస్తూనే ఉంటాడు. ఆయన ఇలా స్ఫురింప చేస్తున్నటువంటి విషయాలు మనకి స్పష్టంగా తెలియాలి అంటే తీవ్ర ధ్యాన సాధన చేయాల్సిందే. అందుకే తీవ్ర ధ్యానసాధన చేయండి అంటాను. భీమవరం ప్రతీ నెలా మీరు వస్తూ ఉంటే బాగా సాధన చేయగలుగుతారు, సాధనలో మంచి పట్టు వస్తుంది. ఈ మాయ నుంచి బయట పడాలి అంటే ధ్యానం తప్పదు.

అందుచేత తీవ్ర సాధన చేసినప్పుడు చాలా స్పష్టంగా ఆయన చెప్పేవి, ఆజ్ఞాపించేవి తెలుస్తూ ఉంటాయి. అది అర్థమైనప్పుడు వాటిని ఆచరించే ప్రయత్నం చేస్తాం, ఏవైనా సరే మీరు చేయగలిగినవే స్ఫురిస్తాయి

అంటే చేయగలిగినవే చెప్పబడతాయి. మీరు చేయలేనివి ఆయన చెప్పడు, మనకోసం, మన ఎదుగుదల కోసం, మన ఉన్నతి కోసం, మన లాభం కోసమే ఆయన చెప్తూ ఉంటాడు.

ఎందుచేతనంటే ప్రాపంచిక మాయలో పడి చేయవలసినవి చేయకుండా, చేయకూడనివే చేస్తూ ఉంటాం, జీవితాన్ని వృధా చేసుకుంటూ ఉంటాం. అందుకే ఆయన ఎప్పుడూ అంతరాత్మ రూపంలో మన హృదయంలోనే ఉండి అందిస్తూ ఉంటాడు. అలా మన ఎదుగుదల కోసం అంతరంలో నుంచి చెప్పేది అర్థం చేసుకోలేనివారికి సద్గురువు ద్వారా కూడా చెప్పిస్తూ ఉంటాడు.

సద్గురువు మీకు లభించడానికి, సద్గురువుని మీరు ఆకర్షించడానికి కావలసిన పరిస్థితులు కల్పించబడతాయి. అందరూ సద్గురువుని చేరుకోలేరు, కానీ ఆ అర్హత మీకు ఉంది కాబట్టే చేరుకున్నారు. మీరు కనుక ప్రక్కదారి పడితే ప్రతిదీ మీకు అంతరం నుంచి తెలుస్తుంది. అది మీకు అర్థం కాకపోతే సద్గురువు ద్వారా బాహ్యంగా బోధించబడుతుంది. ఇదంతా ఎందుకు అంటే? ఆత్మ ఎదుగుదల కోసమే.

మనమంతా ఆశించేది మన భవిష్యత్తు బాగుండాలని అంటే సుఖ, సంతోషాలతో జీవించాలని. ఇక్కడ సుఖము అంటే ఏదో ప్యాలస్ లో వుండడం, పంచభక్ష్య పరమాన్నాలు తినడం కాదు. మీ శారీరిక అవసరాలు తీరుతూ ఉంటే మీరు సుఖంగా జీవిస్తున్నట్టే లెక్క. అంటే తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట ఉంటే చాలు. ఇలా అవసరాలు తీరుతుంటే అదే సుఖవంతమైన జీవితం. అంతేకానీ సమస్యలతో, బాధలతో, రోగాలతో ఉండే జీవితం సుఖవంతమైన జీవితం కాదు.

సంతోషము అంటే? ఎవరైతే శాంతిగా జీవిస్తారో.. వాళ్ళు ఎప్పుడూ సంతోషంగా ఉంటారు. ఎవరు శాంతిగా జీవించగలరు అంటే?

ఎవరికి అయితే దుఃఖం ఉండదో వారు శాంతిగా ఉండగలరు. దుఃఖము ఎవరికి ఉండదు అంటే? ఏ రకమైన సమస్యలు, కష్టాలు లేకుండా వుంటేనే దుఃఖం ఉండదు. ఆ రకమైన జీవితం కావాలనే ప్రతి ఒక్కరు కోరుకుంటారు. ఇటువంటి జీవితం ఎవరికి లభిస్తుందంటే? ఎవరైతే లోక కళ్యాణం కోసం కృషి చేస్తూ ఉంటారో వాళ్లకి లభిస్తుంది.

మనం సుఖపడడానికి, సంతోషంగా వుండడానికి మనంతట మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తాం. మీ ప్రయత్నాల ద్వారా మీరు ఏమీ పొందలేరు. చాలామంది బాగా డబ్బు సంపాదిస్తే బాగా సుఖపడొచ్చు, హాయిగా సంతోషంగా జీవించొచ్చు అనుకుంటారు. కానీ ఎవరైతే లోక కళ్యాణం కోసం అంటే లోకుల కోసం అంటే సమస్త జీవుల ఆనందం కోసం జీవిస్తూ ఉంటారో వారి భవిష్యత్తు బాగుంటుంది.

అంటే ఇక్కడ మీకున్నవన్నీ వదులుకుని చేయమని కాదు. మీకున్న దాంట్లో, మీకున్న వనరులలో కొంత లోకుల కోసం వినియోగించాలి. దాన్నే పత్రి గారు ఏమన్నారంటే సేవ అన్నారు. సత్యసాయి బాబా వారు కూడా సేవ అని చెప్తారు. పత్రి గారు చెప్పింది ఆధ్యాత్మిక సేవ, అంటే ఇతరుల ఆత్మ ఎదుగుదలకు చేసే సేవ. సత్య సాయి బాబా చెప్పింది భౌతిక సేవ అంటే ఇతరుల దేహాలకు చేసే సేవ. ఇతరుల దేహాలకు చేసే సేవ కంటే ఇతరుల ఆత్మకు చేసిన సేవ చాలా గొప్పది.

మీకున్న సమయాన్ని, ధనాన్ని, శక్తిని, వాక్కుని ఇతరుల లాభానికి వినియోగించగలిగితే కచ్చితంగా మీరు మీ భవిష్యత్తుని మార్చుకోగలుగుతారు.

ఇప్పుడు నేను, మా మేడం చాలా విషయాలు చెప్తున్నాం. ప్రతి ఒక్కరికి కొన్ని సలహాలు ఇస్తున్నాం, సందర్భానుసారంగా చెప్తూ వుంటాం, అలాగే లోపాలు కూడా సరిచేస్తూ వుంటాం. మీరు చేయవలసింది చెప్తూ

వుంటాం. అటువంటి లోపాలు మీలో ఏమైనా వుంటే వాటిని సరి చేసుకుంటూ వుండాలి.

అలాగే ఇతరులకు చెప్పే పనులు, సేవలు మీకు చెప్పకపోవచ్చు కాని అందులో మీరు చేయగలిగినవి ఏమైనా ఉంటే అవి చేయడానికి ప్రయత్నించాలి. అలా చేస్తూ వుంటే ఎంతో ఎదుగుతారు, మీ భవిష్యత్తు మారిపోతుంది.

ఎంతో చేశాను అనుకోవడం కాదు, ఎంత చేస్తే అంతే వస్తుంది, వచ్చేది చేసే దాన్ని బట్టి వుంటుంది. అందుచేత మీ భవిష్యత్తు మారాలి అంటే సుఖ శాంతులతో జీవిస్తూ, ఆత్మ ఉన్నతికి కావాల్సిన జ్ఞానాన్ని కూడా సంపాదించుకుంటూ వుండాలి, అంటే అజ్ఞానాన్ని తొలగించుకుంటూ వుండాలి.

అజ్ఞానం ఎంత పోతూ ఉంటుందో మీ జ్ఞానం అంత పెరుగుతూ వుంటుంది. అజ్ఞానము అంటే సృష్టి విరుద్ధమైన పనులు, జ్ఞానము అంటే సృష్టికి అనుగుణమైన పనులు. చీకటి పోతూ ఉంటే వెలుతురు ఎలా వస్తూ వుంటుందో, అజ్ఞానం పోతూ వుంటే జ్ఞానం అంతలా పెరుగుతూ వుంటుంది.

అందుచేత సద్గురు కులపతి గారు ఏం చెప్పారంటే? మన కర్తవ్యాన్ని అంటే మనం చేయవలసిన పనిని ఒక రకంగా కాదు అనేక రకాలుగా భగవంతుడు ఆజ్ఞాపిస్తూ ఉంటాడు అంటే తెలియజేస్తూ వుంటాడు. అందుకే ఆ అంతరాత్మ ప్రబోధం బాగా అర్థం కావాలంటే సాధన బాగా చేయాలి.

సాధన బాగా చేసే కొద్దీ బుద్ధి బాగా వికసిస్తుంది. అప్పుడు సద్గురువు చెప్పింది బాగా అర్థమవుతుంది, దాన్ని ఆచరిస్తూ వుంటాం. అలా ఆచరిస్తూ వీలైనంత లోక కళ్యాణం కోసం మనం పాటు పడుతూ

వుంటే భవిష్యత్తు ఖచ్చితంగా మారి తీరుతుంది. అందుచేత ఎవ్వరూ కూడా ఖాళీగా వుండకూడదు, ఎవరు చేయగలిగిన పని వాళ్ళు చేయాలి, ఎంత వీలైతే అంత చేయాలి. అప్పుడు కొంచెం ఎక్కువ చేసే అవకాశాలు మీకు ఏర్పడతాయి, బద్ధకిస్తే నష్టపోయేది మీరే.

ఈ మధ్యనే మా అబ్బాయి ఇంటికి వెళ్ళినప్పుడు నాకు "టాకింగ్ ట్రాన్స్‌లేటర్" అనే యాప్ గురించి తెలిసింది. ఆ యాప్‌లో మనం మాట్లాడితే విదేశాలలో వారి భాషలో వినిపిస్తుంది. వాళ్ళు సమాధానం చెప్తే అది మనకు తెలుగులో వినిపిస్తుంది. అది అన్ని రాష్ట్రాలు తిరిగే నాకు చాలా ఉపయోగకరం అని అర్థమైంది. అందుకోసమే నేను అక్కడికి వెళ్లానేమోనని అనిపించింది. ఇది ఉపయోగించుకుని మనం ఏ దేశమైనా వెళ్లొచ్చు.

అంటే నిన్న జరిగిన ఈ సంఘటన క్రొత్త విద్య నేర్చుకోవడానికి ప్రకృతి అలా సహకరించింది అని అనుకున్నాను.

అందుచేత మనం చేయవలసింది చేస్తూ వుంటే ప్రకృతి సహకరిస్తూ వుంటుందని తెలుసుకోవాలి. చేసిన ప్రతి ఒక్కరికి ప్రకృతి సహకరిస్తూనే వుంటుంది. ఇలా ఎప్పుడు చేయగలరు అంటే నేను ఆత్మను అన్న అవగాహన ఉన్నపుడు.

ఒక విషయం గుర్తుంచుకోండి, పూర్ణాత్మ ఎప్పుడూ మీకు సహకరిస్తూ మీ ఎదుగుదలకు ప్రయత్నం చేస్తూ ఉంటుందని మర్చిపోకండి. నాకు ఎవరూ లేరు, నాకు ఎవరూ సహకరించట్లేదు అనుకోకండి, ఆత్మైన మీకు పూర్ణాత్మ ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుంది. అందుచేత ఇప్పటి నుంచైనా మీ జీవితంలో ఎదగడానికి ప్రయత్నించండి.

**పనులు నువ్వు చెయ్యడం లేదు. జరగుతున్నాయి అంతే.**
**– కులపతి గారు**

::9::

**“నీవు ఉద్యోగం చేసినా, వ్యాపారం చేసినా, ఏం చేసినా ఏదైనా సరే ఎదుటి వారికి  సేవా భావంతో చేస్తేనే ఈ జీవితానికి ప్రయోజనం వుంటుంది. లేకపోతే లేనట్టే”.**

ప్రపంచంలో ప్రతి ఒక్కరు భుక్తి కోసం, సంసారాన్ని పోషించుకోవడం కోసం ఏదో ఒకటి చేసి సంపాదిస్తూ వుంటారు. కొంతమంది ఉద్యోగం చేస్తారు, కొంతమంది వ్యాపారం చేస్తారు, ఇంకా కొంతమంది డాక్టర్ అని, లాయర్ అని ఇలా ఏదో ఒక ప్రొఫెషన్లో ఉంటారు. ఇంకా కొంతమంది చేతివృత్తులు చేసుకొని సంపాదిస్తూ ఉంటారు.

ఇలా ఎవరు ఏం చేసినా? ఏదైనా సరే ఎదుటి వారికి సేవా భావంతో చేయాలన్నారు కులపతిగారు. అప్పుడే ఈ జీవితానికి ప్రయోజనం వుంటుంది, లేకపోతే లేనట్టే లెక్క అన్నారు.

ఉదా: మన సొసైటీలోకి వచ్చిన చాలామంది ఈ ఆధ్యాత్మికాన్ని క్యాష్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు చూడండి పత్రి గారు యజ్ఞాలు పెట్టేవారు, ఆ యజ్ఞాల్లో ఎంతో మంది ఎన్నో రకాల స్టాల్స్ పెడుతూ ఉంటారు. దేనికి అంటే డబ్బు సంపాదించడానికి. మొదట్లో బుక్స్ స్టాల్స్ పెట్టిన వాళ్ళని నేను గమనించాను. వాళ్ళలో చాలామంది తర్వాత, తర్వాత దెబ్బ తిన్నారు, కొంతమంది ఆ వ్యాపారం మానేశారు కూడా.

వీళ్ళెందుకు దెబ్బ తిన్నారు? వ్యాపారం కూడా మానేసే పరిస్థితి ఎందుకు వచ్చిందంటే? వాళ్ళు ఎంతసేపు సేవా భావంతో ఆ పని చేయలేదు, ధనకాంక్షతోటే ఆ పని చేశారు. కులపతి గారు ఏమన్నారు సేవా భావంతో చేస్తేనే ఈ జీవితానికి ప్రయోజనం ఉంటుంది అన్నారు. అంటే ఈ

జీవితంలో వారు లాభం పొందుతారు, లేకపోతే లేనట్టే అన్నాడాయన అంటే  దెబ్బ తింటారు.

స్టాల్స్ పెట్టించి అన్ని రకాల యోగీశ్వరులు, యోగులు వ్రాసి నటువంటి పుస్తకాలు అందరికీ అందించాలన్నదే పత్రిగారి అభిప్రాయం. అందుకే అందరివి చదవండి అంటారు. వీళ్ళేం చేసేవారంటే? ఆ బుక్ పబ్లిషర్స్ దగ్గరికి వెళ్లి వాళ్ళ దగ్గర వందల రకాల పుస్తకాలు వుంటే వాటిలో చాలా ఆకర్షణగా పేర్లు ఉన్నవి,  మార్జిన్ కూడా ఎక్కువ ఉండేవి అంటే ఎక్కువ లాభం వచ్చేవి తీసుకొచ్చేవారు. తీరా చదివితే అందులో ఉపయోగ పడేది ఏమీ ఉండదు.

అలాంటి పుస్తకాలు తీసుకొచ్చి పెట్టేవాళ్ళు. మొదట్లో డబ్బులు బాగానే వచ్చాయి. కానీ తెలియకుండా కొన్నాళ్ళకి వాళ్ళు దెబ్బ తినేవారు. నిజంగా సేవా భావంతో చేస్తే పత్రిగారి ఆశయాలకు అనుగుణంగా వుండే పుస్తకాలు మాత్రమే పెట్టాలి. పత్రి గారి యొక్క ఆశయం ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలి, శాఖాహారులు కావాలి, ఆత్మజ్ఞానులు కావాలి, అదే ఆయన ఆశయం.

ఎందుకంటే? ఈ మూడు పనులు చేసినప్పుడు ఎవ్వరైనా సరే దుఃఖం నుంచి బయట పడతారు. అలా ప్రతి ఒక్కరిని దుఃఖం నుంచి బయట పడేటట్టు చేయడానికే ఆయన ఇవి ఎంచుకున్నారు. అందుచేత నిజంగా ఆయన్ని అనుసరించేవారు ఆయన ఆశయాన్ని గ్రహించినవారు ఈ మూడు ధ్యానం, శాఖాహారం, జ్ఞానం గురించి బోధించే పుస్తకాలు మాత్రమే అందించే ప్రయత్నం చేయాలి.

అలా కాకుండా లాభాపేక్షతో ఏవో పట్టుకొచ్చి పెడితే అది సేవా భావం ఎలా అవుతుంది? లాభ భావం అవుతుంది. సేవా కాంక్ష కాదు, లాభకాంక్ష అవుతుంది, ఇది  ప్రకృతికి విరుద్ధం. నిజంగా సేవా భావంతో

అటువంటి పుస్తకాలే పెడితే, లాభం తక్కువ రావచ్చు కానీ అలా చేసినప్పుడు ప్రకృతి నుంచి ఏదో రకంగా సహాయం అంది వాళ్ళు జీవితంలో లాభం పొందుతారు.

అవే కాకుండా రాళ్ళు తీసుకొచ్చి క్రిస్టల్స్ అని అమ్మడం, ఇంకా రకరకాలైనటువంటివి పెట్టి డబ్బు సంపాదనకే అక్కడ స్టాల్స్ మెయింటైన్ చేస్తారు. వాళ్ళు ఎలా నిలబడతారు? ఎంత కాలం ఉంటారు? గమనిస్తే పత్రి గారి పుస్తకాలు ఎవరూ పెట్టరు. ఇంకా గమనిస్తే కొన్ని సొసైటీలలో ఆ సొసైటీకి సంబంధించిన పుస్తకాలే పెడతారు, కొనాలంటే అవే కొనుక్కోవాలి, బయటివి ఒప్పుకోరు.

కానీ పత్రి గారు 18 ఆదర్శ సూత్రాలలో రెండో పాయింట్లో అందరి పుస్తకాలు చదవాలి అని చెప్పారు. అందరివీ అంటే? కొంతమందివి సజెస్ట్ చేశారు. అవి తెలుగులో ఉండేవి కావు వాటిని ఆయనే తెలుగులోకి అనువాదం చేయించారు.

అనీబీసెంట్, లెడ్‌బీటర్, థియోసోఫికల్, లోబ్‌సాంగ్ రాంపా, స్వామి రామా, యోగానంద పరమహంస, ఎక్కిరాల కృష్ణమాచార్య, దీపక్ చోప్రా, లిండా గుడ్‌మాన్, షెర్లీ మెక్‌లీన్, జేన్ రాబర్ట్స్, రిచార్డ్ బాక్, కార్లోస్ కాస్టానెడా, రూత్ మాంట్‌గోమెరీ ఇంకా ఎన్నో చెప్పారు అవన్నీ చదవచ్చు, ఆయన సజెస్ట్ చేసినవే స్టాల్స్ లో పెట్టి తక్కువ లాభంతో అందిస్తే సేవా భావం అవుతుంది.

భీమవరంలో 20 ఏళ్ళ క్రితం మా ఇంట్లో ఎంఆర్‌ఓ గారు వుండేవారు. వరదలు వచ్చినా, విపత్తులు వచ్చినా, అక్కడ ఉండే ప్రజలకి గవర్నమెంట్ ఏదో ఒక సహాయం చేసేది. బట్టలు, మందులు ఇలా ఎన్నో గవర్నమెంట్ నుంచి వచ్చేవి, ఈయన అందులో కొన్ని తన ఇంటికి తరలించేవాడు. ఏంటి ఇలాంటి పనులు చేస్తున్నాడు? అనుకునేవాడిని..

సంపాదించిందంతా తన కొడుకు పేరున పెట్టేవాడు.  తర్వాత కొన్నాళ్ళకి కొడుకుకి ఈయనకి గొడవ వచ్చింది. కొడుకు వేరే కాపురం పెట్టుకున్నాడు. ఆస్తులన్నీ వాడిపేరే వున్నాయి, వాడు అవన్నీ నావి అన్నాడు. సరిగ్గా రిటైర్ అయ్యేసరికి ఆయన పరిస్థితి అది. అప్పుడు అనుకున్నాను చేసిన పనికి తగ్గా ఫలితం వచ్చింది అని.

అలా తర్వాత ఎన్నో చూశా. మీరు డాక్టర్స్ ని చూడండి ఎంత ఘోరంగా డబ్బులు సంపాదిస్తున్నారో. సేవా భావంతో చేయట్లేదు, అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు. అవసరం లేకపోయినా టెస్టులు చేస్తున్నారు. పూర్వం ఉండే డాక్టర్లు ఊరికే నాడి చూసి మందు ఇస్తే తగ్గిపోయేది.  కాని ఇప్పుడు పేషెంట్ వస్తే చాలు అవసరం లేని మందులు కూడా ఇస్తున్నారు.  అవసరం లేకపోయినా హాస్పిటల్లో ఎక్కువ రోజులు ఉంచేస్తున్నారు. ఇవన్నీ చేయడం వల్ల డబ్బులు బాగానే వస్తాయి. కాని వాళ్ళ  చివరి దశలో ఘోరాతి ఘోరమైన రోగాలతో సుఖశాంతులు లేకుండా జీవించడం జరుగుతుంది.

అలాగే ప్లీడర్లని మీరు చూస్తే నోరు విప్పితే అబద్ధాలు. అదేం సేవాభావం? అలా ఎవరికైనా సరే కొన్నాళ్ళు బాగానే ఉంటుంది. అందుచేత ఎవ్వరైనా సరే ధర్మ యుక్తంగా జీవించండి. ప్రతి ఒక్కళ్ళు అవకాశం దొరికిందని ఎలా పడితే అలా లాభాపేక్షతో చేస్తే ఫలితం అనుభవించాల్సిందే.

సృష్టిలో ప్రకృతి ధర్మాలు ఉన్నాయి, దానికి అనుగుణంగా జీవించాలి, ఈ మార్గంలోకి రాని వాళ్ళకి తెలియకపోవచ్చు కానీ ఇందులోకి వచ్చి అన్నీ తెలుసుకుని కూడా అలా జీవించే వాళ్ళ యొక్క భవిష్యత్తు ఎంత దారుణంగా ఉండబోతుందో మనం ఆలోచించుకోవచ్చు.

తెలియక చేసిన దానికి శిక్ష తక్కువగా ఉంటుంది, తెలిసి చేస్తే ఆ శిక్ష ఘోరంగా ఉంటుంది. ప్రకృతి ఎవ్వరిని వదిలిపెట్టదు. అందుకే ఏ పని చేసినా స్వార్థం లేకుండా సేవా భావంతో చేయాలి అన్నారు. సుఖ, శాంతులతో జీవించాలంటే కోట్లు గడించక్కర్లేదు అవసరాలు తీరితే చాలు.

నేను 22 సంవత్సరాల క్రితం ఈ మార్గంలోకి వచ్చాక కోట్ల మీదే ఆదాయం వచ్చే వ్యాపారాలు ఆపేసాను. ఎందుకంటే ఆ వ్యాపారంలో కూర్చుని మాట్లాడే ప్రతి మాట అబద్ధమే, చేసే ప్రతి పని అధర్మమే. క్లాసులు చెప్పడానికి వెళ్ళినప్పుడు అక్కడ చాలా నీతులు చెప్పేవాడిని, మళ్ళీ నా వ్యాపారంలోకి వచ్చేసరికి దానికి భిన్నంగా ప్రవర్తించే వాడిని. అంతరంలో వున్న ఆత్మ ఘోష పెరిగిపోయింది, అందుకే ఇలాంటి వ్యాపారం నేను చేయకూడదు అని వెంటనే వ్యాపారాలన్నీ మూసేసాను.

వ్యాపారాలు మూసేవేసినా ఆర్థిక స్థితికి ఇబ్బంది లేనటువంటి కుటుంబంలో జన్మించాం. ఎందుకు జన్మించామంటే? ఈ పనులన్నీ మన ద్వారా జరగవలసిన అవసరం ఉంది, అందుకే ప్రకృతి మా ఇద్దరికీ అలాంటి జన్మ ఇవ్వడం జరిగింది.

22 సంవత్సరాల క్రితం పత్రిగారు పరిచయం అయినప్పుడు ఈ వ్యాపారాలు అన్నీ చేసేవాడిని, ఎన్నో పదవులు కూడా ఉన్నాయి. కానీ నేను చేయవలసిన పనులు అవి కాదు అందుకే ఏమైందంటే? ఓ పదవి కోసం నేను పోటీ చేస్తే ఓడిపోవడం జరిగింది. ఎందుకు ఓడిపోయాను? అని చాలా బాధపడ్డాను. అలాగే ఆ టైంలోనే వ్యాపారాల్లో కూడా ఎప్పుడూ లేని నష్టాలు వచ్చాయి. ఎందుకు వస్తున్నాయో కూడా అర్థంఅయ్యేది కాదు! ఆ టైంలో కుటుంబంలో కూడా గొడవలు వచ్చాయి.

అదే టైంలో పత్రిగారు పరిచయమయ్యారు, ఆయన చెప్పిన మాటలు నన్ను బాగా ఆకర్షించాయి. వెంటనే పదవులు, వ్యాపారాలు

అన్నీ వదిలేశాను, పిల్లల్ని బయటికి పంపేశాను, ఎవరివి వాళ్ళకి వ్రాసేశాను. ఉన్న దాంట్లో సరిపెట్టుకుని ఈ సేవా మార్గంలో జీవించడం మొదలు పెట్టాను. అలా 10 సంవత్సరాలు ఈ సేవా మార్గంలో జీవించాక అనుకోకుండా అన్నీ కలిసి వచ్చి ఇప్పుడు ఈ మార్గంలో ఏ పనైనా చేసే అవకాశం వచ్చింది..

కులపతి గారు చెప్పినట్టు "నీవు ఉద్యోగం చేసినా, వ్యాపారం చేసినా, ఏం చేసినా, ఏదైనా సరే ఎదుటి వారికి సేవా భావంతో చేస్తేనే ఈ జీవితానికి ప్రయోజనం ఉంటుంది. లేకపోతే దానికి తగ్గ ఫలితం అనుభవిస్తావు అన్నదే ఈ సందేశం యొక్క సారాంశం. అందుచేత మీరైనా సరే ఏ పని చేసినా సేవా భావంతో, నిస్వార్థంగా చెయ్యండి.

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

**a) Channel Name : Tatavarthy Veera Raghava Rao.** ఇందులో 2000 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

**b)** అలాగే **PMC** వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క **YouTube Channel** ప్రారంభించారు. **Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao**

**c)** తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు **Tatavarty Spiritual Trainees** ఛానెల్‌లో చూడండి.

**d) Direct** గా **YouTube app** లోకి వెళ్ళి **search bar** లో **Tatavarthy Veera Raghava Rao** అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

## ::10::

## "పనులు చేస్తే పొరపాట్లు జరుగుతాయని పనులు మానేస్తే కర్మ భ్రష్టత కలుగుతుంది".

అంటే ఎవరైనా నేను ఈ పని చేస్తే ఏం జరుగుతుందో? ఏమైనా పొరపాటు జరుగుతుందేమో? అని ఆ పని చేయడం మానేస్తే, ఆ ప్రయత్నమే చేయకపోతే అటువంటి వాళ్ళు కర్మ భ్రష్టత పొందుతారు. ఎందుచేతనంటే జీవితంలో ఎదగాలి అంటే ఎవ్వరైనా సరే కర్మలు చేస్తూనే వుండాలి. అందుచేత ఏమీ చేయని వాడికంటే తప్పు చేసిన వాడే లాభం పొందుతాడని తెలుసుకోవాలి.

ఎందుచేతనంటే ఇది నేను చాలా మందిలో చూస్తున్నాను. ఎంత ఎదిగిన ఆత్మలైనా సరే కొన్ని భయాలతో కొన్ని పనులు చేయడానికి వెనకాడుతున్నారు, మానేస్తున్నారు కూడా. మన జూమ్లో చాలామంది మాట్లాడమంటానని భయంతో వీడియోలు కట్టేసి కూర్చుంటారు. ధ్యానము చేస్తారు, క్లాసులు వింటారు. కానీ వీడియోలు ఆన్ చేయకుండా నెలలు నెలలు అలా వుండిపోతూ వుంటారు, అలాగే అనుసరిస్తూ వుంటారు.

అందుచేత తెలుసుకొండి ఏమీ చేయకపోతే ఏమీ రాదు, ఏదైనా చేస్తేనే, ఏదైనా వచ్చేది. కాని నా మాటల్లో ఏమన్నా పొరపాట్లు వస్తాయేమో? ఆయన తిడతారేమో? అనేటువంటి భయంతో కొంతమంది మాట్లాడడం మానేస్తారు. అలాగే పొరబాట్లు జరుగుతాయనే భయంతో కొన్ని పనులు మానేస్తూ ఉంటారు.

ఇంత అద్భుతమైన ధ్యాన మార్గంలోకి వచ్చి, భీమవరం క్లాసులలో కూడా ధ్యానం చేస్తూ, ఎన్నో విషయాలు వింటూ అలాగే ఉండిపోతే ఏమీ ఎదగరు. అందుచేత పొరబాట్లు జరిగినా సరే, తనమాటలు సరిచేసినా

సరే ధైర్యంగా మాట్లాడే ప్రయత్నం చేయాలి. వీడియోలు ఆన్ చేసుకోవాలి, సందర్భాన్ని బట్టి మాట్లాడుతూ ఉండాలి, భయపడి మానకూడదు.

ఏదైనా రావాలన్నా, పోవాలన్నా, చేస్తేనేగా వచ్చేది. ఏమి చేయకపోతే ఎలా వస్తుంది? కనుక ఆ భయాన్ని వదిలి మాట్లాడుతూ వుంటే కచ్చితంగా మీలో చాలా మార్పు వస్తుంది, చాలా ఎదుగుతారు. అసలు మాట్లాడితేనే మీ పొరపాట్లు తెలుస్తాయి, సరి చేసుకునే అవకాశం వుంటుంది. సరి చేసుకుంటేనే సరిగ్గా తయారవుతారు, అద్భుతమైన మాస్టర్లు అవుతారు.

ఈ మార్గంలోకి వచ్చిన వాళ్లకే కాదు, బయట వాళ్ళకైనా సరే ఇదే వర్తిస్తుంది. “ఏదైనా పొరపాటు జరుగుతుందని ఆ కర్మలు చేయడం మానేస్తే కర్మ భ్రష్టత కలుగుతుందని” సద్గురు కులపతి చెప్పడం జరిగింది. ఏ కర్మా చేయకపోతే ఏమీ జరగదు, ఏమి ఎదగవు. అసలు ఆత్మైన మనం భూమి మీదకు వచ్చింది ఎదగడానికే కాని, ఎదగకుండా అలా జన్మలు తీసుకుంటూ ఉండడం కోసం కాదు.

కాని కొంతమంది తెలియక నేనేమైనా పొరపాటు చేస్తే ఆ కర్మ నాకు అంటుతుందేమో! అందుచేత ఏకర్మ చేయకపోతే ఏ గొడవ లేదని భావిస్తారు. అందుచేత దాని గురించే కులపతి గారు ఇంకొక సందేశం ఇచ్చారు.

**“కర్మలు చేస్తే కర్మఫలం అంటుతుంది. అందుచేత కర్మలే చేయను అంటే ఎలాగ? అలా అయితే భోజనం మానేయొచ్చు కదా! కాని దానికి ఎవరూ ఒప్పుకోరు”** అన్నారు.

కర్మలు చేస్తే కర్మఫలం అంటుతుందని కర్మలే మానేస్తే ఆత్మ ఎదుగుదల వుండదు. భోజనం చేస్తే ఏ జబ్బు వస్తుందో? ఏం తేడా జరుగుతుందో? అని భోజనం మానేస్తే ఏమవుతావు? ఆకలితో బాధ

పడతావు అంటున్నారు.

అందుచేత కర్మలు చేస్తూ ఉండవలసిందే, ధైర్యంగా చేస్తూ దాని నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిందే, దాని నుంచి జ్ఞానం సంపాదించు కోవాల్సిందే, ఆధ్యాత్మికంగా ఎదగవలసిందే. ఆధ్యాత్మికంగా ఎదగడానికే ప్రతి ఒక్కరూ భూమి మీదకి వచ్చారు. అందుచేత భయపడి మానేయ కూడదు. ఏదో అవుతుందని సందేహించి చేయకుండా ఊరుకోకూడదు, చేస్తూనే ఉండాలి.

ఇది భగవద్గీతలో

**శ్లో॥ కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన**
**మా కర్మఫలహేతుర్భూర్మాతే సఙ్గోఽ స్త్వకర్మణి (భ.గీ.2-47)**

తా:- అర్జునా నీకు కర్మను చేయుట యందే అధికారము కలదు కానీ, కర్మఫలం ఆశించుట యందు నీకు అధికారం లేదు. కర్మఫలమునకు నీవు కారణ భూతుడవు కారాదు. మరియు కర్మలు మానుట యందు కూడా ఆసక్తి చూపించకూడదు.

సాధారణంగా ప్రతి ఒక్కరు ఏ పనైనా ఫలితం ఆశించే చేస్తూ వుంటారు. అది వస్తుందని, ఇది వస్తుందని చేస్తూ వుంటారు. కానీ శ్రీ కృష్ణుల వారు ఏమన్నారంటే? కర్మ చెయ్యి దాని ఫలితం ఆశించవద్దు అన్నారు. ఎందుచేతంటే నువ్వు ఆశించినా కూడా నువ్వు చేసిన కర్మను బట్టే నీకు ఫలితం వస్తుంది. కానీ నువ్వు ఆశించినంత, కోరుకున్నంత రాదు.

అందుచేత చేసే కర్మల మీద దృష్టి పెట్టు. ఏది చేసుకుంటే అది, ఎంత చేసుకుంటే అంత వస్తుంది. అంతే గానీ నువ్వు కోరుకున్నది నువ్వు ఆశించింది రాదు. నీ చేతిలో కర్మ చేయడము అనే స్వేచ్ఛ మాత్రమే వుంది. దానికి ఏది రావాలో? ఎంత రావాలో? నువ్వు నిర్ణయించలేవు, అది ప్రకృతి

నిర్ణయిస్తుంది అంటే భగవంతుడు నిర్ణయిస్తాడు.

కొన్ని కొన్ని కర్మలకి వెంటనే ఫలితం రావచ్చు, కొన్ని కర్మలకి ఫలితం రావడానికి చాలా ఆలస్యం అవ్వచ్చు, సంవత్సరాలే పట్టొచ్చు, ఇంకా కొన్ని కర్మలకి జన్మలే పట్టొచ్చు. నువ్వు మంచి చేసినా, చెడు చేసినా వెంటనే రావాలనేమి లేదు. అంతే కాదు శ్రీకృష్ణులవారు ఇంకొక విషయం చెప్పారు... అలా అని నువ్వు కర్మలు మానొద్దు అన్నారు.

కష్టాలు వచ్చే కర్మలు ఎందుకు చేయాలి? నాకు ఏం చేయాలో తెలియదు, ఏం చేయకూడదో తెలీదు. ఊరికే చేసేస్తే కష్టాలు పాలయ్యేది నేనే కదా? ఎందుకు అలా చేయడం? అని మీరు అనుకోవచ్చు.

కానీ శ్రీకృష్ణుడు, పత్రి గారు "అయినా సరే కర్మలు చేయడం మానొద్దు" అన్నారు. దానికి ముఖ్య కారణం మీరు పాపకర్మలే చేశారు అంటే ఎవరినో బాధించారు, హింసించారు, ఏవో తప్పులు చేశారు, పాపాలు చేశారు. చేస్తే ఏం జరుగుతుంది? భవిష్యత్తులో కష్టాలు వస్తాయి. కష్టాలు వస్తే చాలా బాధపడవాల్సి వస్తుంది. ఎందుకు నా పరిస్థితి ఇలా అయిపోయింది? ఈ బాధ భరించలేకపోతున్నాను అని చాలా బాధపడతావు.

బాధపడినప్పుడు, కష్టం వచ్చినప్పుడు ఆలోచనలో పడతావు. అప్పుడు అనిపిస్తుంది, ఎప్పుడు ఏ తప్పు చేశానో! ఎప్పుడు ఏ పాపం చేశానో! నాకు ఈ కష్టం వచ్చింది అని ఆలోచిస్తావు. ఆలోచించినప్పుడు అర్థమవుతుంది, ఓహో నేను ఇంతకుముందు ఇలాంటి తప్పు, ఇలాంటి హింస ఎవరికో చేశాను, ఇలాంటి నష్టం ఎవరికో కలిగించాను, అది ఈ రూపంలో ఇప్పుడు అనుభవిస్తున్నాను అన్నది అర్థమవుతుంది.

అప్పుడు నీ అంతరంలో అరే! ఇంత దారుణమైన బాధ అనుభవించే కంటే ఆ కర్మ చేయకుండా ఉంటే మంచిది కదా అనిపిస్తుంది. ఎప్పుడైతే అలా అనిపిస్తుందో! అప్పుడు నీ అంతట నువ్వు ఒక నిర్ణయానికి

వస్తావు. భవిష్యత్తులోనే కాదు, భవిష్యత్ జన్మల్లో కూడా అలాంటి తప్పు, ఆ రకమైన పొరపాట్లు చెయ్యను అని నిర్ణయించుకుంటావు. అప్పుడు ఆరు నూరైనా ఆ తప్పులు చెయ్యవు.

అలాంటివి చేయక పోవడం వల్ల భవిష్యత్తులో నువ్వు ఆధ్యాత్మికంగా ఎదుగుతావు.. అనుభవం సంపాదించిన వాడవవుతావు. ఇలా ఒక్కొక్క జన్మలో నువ్వు చేసిన కర్మల నుంచి పాఠాలు నేర్చుకొని, జ్ఞానం సంపాదించుకొని, నీ ప్రవర్తన మార్చుకుంటే ఆత్మ ఎంతగానో ఎదుగుతుంది..

ఆ కర్మే చేయకపోతే, ఆ అనుభవమే రాకపోతే నువ్వు ఎలా ఎదుగుతావు? అందుచేత ఎన్ని కర్మలు చేస్తే అన్ని అనుభవాలు పొందుతావు, ఎన్ని అనుభవాలు పొందితే అన్ని పాఠాలు నేర్చుకుంటావు, ఎన్ని ఎక్కువ పాఠాలు నేర్చుకుంటే అంత జ్ఞానం నేర్చుకుని తొందరగా ఎదగుతావు.

పత్రిగారు కూడా **"ఈ కష్టాలు, నష్టాలు, అవమానాలు ఆధ్యాత్మిక ఎదుగుదలకి సోపానాలు"** అన్నారు. అందుచేత అవి వచ్చాయని బాధ పడక్కర్లేదు. ఎన్ని ఎక్కువ కష్టాలు వస్తాయో వాళ్ళు అంత ఎదుగుతారు. కష్టాలు లేనివాడు అదృష్టవంతుడు అనుకుంటారు, కానీ వాడేమి ఎదగడు, కష్టాలు ఎక్కువ ఉన్నవాడే  బాగా ఎదుగుతాడు, వాడే అదృష్టవంతుడు.


అందుచేత కర్మలు మానొద్దు అని కులపతి గారు చెప్పారు. ఇవన్నీ వాళ్ళు వాళ్ళ జీవిత అనుభవంలో నేర్చుకున్నటువంటి  జ్ఞానం ద్వారా చెప్పిన బోధలు.

ఒక ఆయన ఏదో బాగా డబ్బు సంపాదిద్దాం అని బిట్ కాయిన్స్ లో పెట్టాడు, లక్షల మీదే పోయింది. నాకు ఈ విషయం తెలిసి ఇంకెప్పుడు అలాంటివి చేయకు, తృప్తిగా వున్న దాంట్లో జీవించు అని చెప్తే మానేసాడు. దారిలో పడ్డాడు, అనుభవం సంపాదించాడు అనుకున్నా. కానీ ఆ నష్టము,

ఆ అనుభవం ఆయనకు సరిపోలేదు. ఆ పాఠం ఇంకా నేర్చుకోలేదు, మళ్లీ ఆయన అప్పు చేసి  ఇంకో దాంట్లో పెట్టాడు. అంతకు ముందు చిన్న దెబ్బ పడింది, ఇప్పుడు కొంచెం పెద్ద దెబ్బ పడింది.

ఇప్పుడైనా ఇలాంటి పని ఈ జన్మలోనే కాదు, ఏ జన్మలోనూ కూడా చేయను అని నిర్ణయించుకుంటే పాఠం నేర్చుకున్నట్టే, ఆధ్యాత్మికంగా ఎదిగినట్టే. అందుచేత కర్మలు చేస్తేనే కదా అలాంటి పాఠాలు నేర్చుకునేది. అందుకే శ్రీకృష్ణులవారు కర్మలు మానొద్దు అన్నారు.

అందుచేత "కర్మఫలం అంటుతుంది, కర్మలు చేయను అంటే కుదరదు". అలాగే "పనులు చేస్తే పొరపాట్లు జరుగుతాయని పనులే మానేస్తే కర్మ భ్రష్టత కలుగుతుంది" అని కులపతి గారు అద్భుతమైన సందేశాలు ఇచ్చారు.



## ::11::

**"దేవుడు కనిపించడం లేదని 'మానవుడు', జీవుడంటూ వేరే లేడని 'దేవుడు' అనుకుంటూ వుంటారు. కానీ జీవుడు, దేవుడు ఎప్పుడూ వుంటూనే వుంటారు".**

ఈ సృష్టికి మూలమైనటువంటి వాడే మూలాత్మ(సృష్టికర్త). ఆయన్నే భగవంతుడు అని హిందువులు, అల్లాహ్ అని ముస్లింలు, తండ్రి అని క్రిస్టియన్లు పిలుచుకుంటూ ఉంటారు. ఈ సృష్టి క్రమం కొనసాగడానికి ఆయన నుంచి ఒక చిన్న భాగం (అంశ) ఉద్భవిస్తుంది. అలా ఉద్భవించి నటువంటి అంశనే అంశాత్మ అంటారు. ఆ మూలాత్మ ఈ అంశాత్మకి ఒక లక్ష్యం నిర్దేశించి ఒక శరీరంలో ప్రవేశపెడుతుంది.

ఆ శరీరంలో వున్నటువంటి అంశాత్మనే జీవుడు అంటారు. అంటే ఆ భగవంతుడు నుంచి విడివడినటువంటి జీవుడు, ఆ దేవుడు ఇద్దరూ ఒకటే. ఆయనలో భాగం అంతే. సముద్రంలో నీరుకి ఏ లక్షణాలు, ఏ గుణాలు ఉంటాయో, సముద్రంలో నుంచి ఒక గ్లాసు నీరు పక్కకు తీస్తే ఆ నీటిలో కూడా అవే లక్షణాలు ఉంటాయి, అందుచేత రెండూ ఒకటే.

ఈ అంశాత్మని శరీరంలో ప్రవేశపెట్టిన విషయం అంశాత్మకి అంటే ఆ జీవుడికి తెలియదు. మానవ శరీరంలో ప్రవేశపెట్టబడితే మానవుడు. జంతు శరీరంలో ప్రవేశపెడితే జంతువు. మానవుడయ్యాక శరీరం వుంటుంది, కనిపిస్తుంది. దాని వల్ల నాకు దేవుడు కనిపించట్లేదు అంటాడు.

దేవుడు వున్నాడని నమ్ముతాడు, అందరూ నమ్ముతారు. ఎందుచేతనంటే సృష్టిలో జరిగేటువంటి ఆశ్చర్యకరమైనటువంటి పరిణామాలు చూస్తూ.. ఇవి ఎవరి వల్లా సాధ్యం కాదు ఆ దేవుడి వల్లే

సాధ్యం అని తెలుసుకుంటూ ఉంటారు.

మానవుడికి ఇంకో నమ్మకం ఏమిటంటే? కష్టాలు వస్తే అవి పోవడానికి దేవుణ్ణి ఆశ్రయించాలి అని పూర్వం నుంచి ఆచారంగా వచ్చింది కాబట్టి ఎవరికి నచ్చిన దేవుడ్ని వారు ఆరాధిస్తూ వుంటారు. కానీ ఆ దేవుడు ఎక్కడ ఉంటాడో మానవుడికి అర్థం కాదు, తెలీదు.

అందుచేత ఈ మానవులు కనిపించని దేవుడ్ని చూడాలనే కాంక్షతో ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. గురువులని ఆశ్రయిస్తారు, ఎన్నో సాధనలు చేస్తారు, ఎన్నో పుణ్యక్షేత్రాలకి అంటే కాశీ, జెరూసలేం, మక్కా లాంటి ఎన్నో ప్రదేశాలు తిరుగుతూ ఉంటారు, ఎన్నో రకాలుగా ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఎన్ని చేసినా దేవుడు కనిపించడు, కాని దేవుణ్ణి దర్శించాలనే కాంక్ష ప్రతి ఒక్కళ్ళకి పెరుగుతూ ఉంటుంది.

కొంతమందికి సందేహం కూడా వస్తుంది. అసలు దేవుడు లేడంటారు, వాళ్ళనే మనం నాస్తికులు అంటాం. కానీ కులపతి గారు ఏమంటారంటే? దేవుడు లేకపోవడం కాదు! ఎప్పుడూ ఉంటాడు అని చెప్తారు. ఆయన్ని తెలుసుకునే మార్గం వీళ్ళకి తెలియక అలా అనుకుంటూ ఉంటారు. ఈ జీవుడు, నేను వేరు కాదు ఇద్దరూ ఒకటే అనే విషయం దేవుడికి తెలుసు. కానీ జీవుడికే దేవుడు గురించి తెలియదు.

జీవుడు, దేవుడు ఒక్కటే అన్న విషయం తెలుసుకోవడమే ఆ జీవుడికి ఇవ్వబడినటువంటి లక్ష్యం. అది తెలుసుకోవడానికి ఎన్నో తిప్పలు పడుతూ, ఎన్నో జన్మలు ఎత్తుతూ ఉంటాడు, నానా బాధలు పడుతూ వుంటాడు.

కాని సృష్టి ధర్మాలు తెలుసుకోడు, సృష్టి సిద్ధాంతాల మీద అవగాహన ఉండదు. అందుచేత సృష్టి సిద్ధాంతమైన కర్మ సిద్ధాంతం గురించి కూడా అవగాహన లేక తన ఇష్టం వచ్చినట్టు కర్మలు చేసి కష్టాలు

తెచ్చుకుంటాడు, చాలా అయోమయంలో ఉంటాడు, ఈ జీవుడు అందరూ వేరు వేరు అనుకుంటాడు. కానీ అంతా ఒకటే అంతా నేనే అన్నది ఆ దేవుడికి తెలుసు.

ఈ జీవుడు అంటే ఈ మానవుడు ఘోరాతి ఘోరమైన పాపాలు, ఘోరమైనటువంటి హింసలు చేస్తూ ఉంటాడు. ఎంత దారుణంగా హింసలు చేస్తాడంటే? మాంసం తినే వాళ్ళకు కూడా ఆ పని చూడలేక కళ్ళు తిప్పేసుకుంటారు.

బక్రీద్ సమయంలో ఖుర్బానీ చేస్తారు. ఖుర్బానీలో ఎద్దుల్ని, ఒంటెల్ని, గొర్రెల్ని, ఆవుల్ని దారుణంగా చంపుతారు. కోళ్ళ పీక కోసేసి ఒక డబ్బాలో పడేస్తారు. అది గిలగిల కొట్టుకొని కొట్టుకొని ఒక 10 నిమిషాలకో, ఆర గంటకో చస్తుంది. దాని ఈకలు పీకేసి, ముక్క ముక్కలు చేసి తింటూ ఉంటారు. అది అనుభవించే బాధ వీళ్ళకు పట్టదు, కానీ ఆ దృశ్యాన్ని మాంసం తినేవాళ్ళు కూడా చూడలేరు.

ఇంత చేస్తూ వుంటే దేవుడు ఎందుకు ఊరుకుంటున్నాడు? ఎందుకు వాళ్ళని కనికరిస్తాడు? ఎందుకు వాళ్ళ మీద ఆయన చర్య తీసుకోడు? అనే ఆలోచన నాకు వస్తూ ఉంటుంది. అంత దారుణం చేసిన వాడికి కఠినంగా శిక్ష పడాలి కదా? వాడు చేసేది ఏంటో వాడికి తెలియాలి కదా? అని అనిపించేది. మరి ఎందుకు అంత కఠినంగా వ్యవహరించ డంటే? వాడు మటుకు ఎవరు? వాడు ఆయనలో భాగమేగా. భాగమేంటి ఆయనేగా.

ఆయనకి ఆయన శిక్ష వేసుకుంటాడా? దయా దాక్షిణ్యం లేకుండా కష్టాలు పెడతాడా? పెట్టడు. అందుచేత ఈ జీవుడికి తన తప్పులు తెలుసుకునే అవకాశం ఇవ్వడమే కాదు అటువంటి ఏర్పాట్లు కూడా ఈ సృష్టిలో వున్నాయి. మీరు గమనించండి కర్మ చేసిన వెంటనే శిక్ష పడదు.

అంటే పాపం చేసిన వెంటనే శిక్ష పడదు. ఎవరైనా సరే ఆ దేవుడు అలా చూస్తూ వుంటాడు. ఎన్నాళ్ళు చేసినా శిక్షపడదు. కానీ ఆ పాపం పండితేనే, అంటే పరాకాష్టకి వెళ్తేనే ఆ శిక్ష పడుతుంది. ఇది భగవంతుడు కల్పించిన టువంటి వెసులుబాటు.

ఎందుకు? వాడెవడో కాదు తానే కాబట్టి. లేకపోతే వెంటనే ఆ శిక్ష పడిపోవాలి. అంతే కాదు ఇంకోటి కూడా గమనించాలి ఎవ్వరికైనా, ఎంత ఘోరాతి ఘోరమైన పాపాలు చేసిన వారికైనా అనుభవించ గలిగినటువంటి శిక్షలే పడతాయి, అనుభవించలేని శిక్షలు పడవు.

కొంచెం ఆలోచించండి! వాటిని హింసిస్తున్నప్పుడు అవి భరించ లేదా? అవి తట్టుకోలేదా? నువ్వు చేసేటువంటి హింసకి ఏం చేయగలవు అవి? తాళ్లతో కట్టేసి, ధారుణాతి ధారుణంగా వాటిని హింసిస్తూ వుంటే, నోరు లేని అమాయక జీవిని 10 మంది కలిసి చంపుతూ వుంటే ఏం చేయగలదు? భరిస్తుంది. అలా భరించలేని విధంగా దాన్ని చంపుతారు..

మరి ఈ జీవుడికి తాను చేసేది తప్పు అని తెలుసుకోడానికి, తనని తాను సరిచేసుకోడానికి, ఎవరిని హింసిస్తున్నాడో? ఎవరిని బాధిస్తున్నాడో? వాళ్ళూ, తానూ ఒకటే అనే సంగతి తెలుసుకోవడానికి భరించగలిగే శిక్షే వేస్తున్నాడు. ఎందుకు? అంటే ఆయన, తాను ఒకటే కాబట్టి.

అలాగే మనం రాజకీయాల్లో కూడా గమనిస్తే ఎన్ని ఘోరాలు చేస్తున్నా, వాడికి వెంటనే ఎప్పుడూ శిక్ష పడదు. వాడి పాపం పండేదాకా వుంటాడు. పాపం పండితే పోతాడు. పైన గమనించేవాడు వున్నాడు, ఏమీ తెలియదని మనం అనుకుంటే కాదు. దుష్టుడూ ఆయనే, రాక్షసుడూ ఆయనే, సాడిస్టూ ఆయనే, అంతా ఆయనే. కానీ మనసు యొక్క ప్రభావం వల్ల ఈ జీవుడు! నేను వేరు అనుకుంటాడు, దేవుడు కనిపించట్లేదు అనుకుంటాడు.

కానీ కొన్ని జన్మలు తీసుకున్న తర్వాత మెల్లి మెల్లిగా సద్గురువు ద్వారా జ్ఞానం పెంచుకొని నేను వేరు, దేవుడు వేరు కాదు. నేనే ఆ దేవుణ్ణి అని తెలుసుకుంటాడు. ఇప్పుడు మనమంతా కూడా ఆ స్థాయికి వచ్చిన వాళ్ళమే. నేనే కాదు అందరూ దేవుళ్ళమే, ఆ దేవునిలోని అంశలమే అని చెప్పి తెలుసుకుంటాడు.

చూడండి, బంగారంతో ఎన్నో రకాల వస్తువులు తయారు చేస్తారు. వాటి ఆకారాలు, పేర్లు, వాటి ప్రయోజనాలు తేడా ఉంటాయి కానీ వాటిని కరిగిస్తే బంగారమే వస్తుంది.

అలాగే ఎన్నో స్త్రీ, పురుష రూపాలు ఉంటాయి, వాటి ఆకారాలు తేడాగా ఉంటాయి, కానీ అన్నీ ఆయనే.

వస్త్రాలు వేరేగా ఉంటాయి, పేర్లు వేరేగా ఉంటాయి కానీ అన్ని పత్తే (దూదే).

కుండలు వేరేగా ఉంటాయి. పేర్లు వేరే ఉంటాయి, ఉపయోగాలు వేరే వుంటాయి. కానీ అన్నీ మట్టి తో చేసినవే. ఈ విషయం సద్గురువు లభించాక ఆ జ్ఞానం పొందుతున్నప్పుడు అర్థమవుతూ ఉంటుంది. అందుచేత దేవుడు ఉండకపోవడం కాదు, జీవుడు ఉండకపోవడం కాదు. ఈ సృష్టి కొనసాగినంత కాలం ఇద్దరూ అలా వుంటూనే వుంటారు.

ఆ సద్గురువు ద్వారా ఇలాంటి “శ్వాస మీద ధ్యాస” సాధన లభించిన తర్వాత దాన్ని తీవ్రాతి తీవ్రంగా ఆచరించి ఆ జీవుడు ఈ సృష్టి రహస్యాలన్నీ తెలుసుకుంటాడు, తన జీవిత లక్ష్యాన్ని సాధిస్తాడు. ఏవైతే అంతకుముందు సందేహాలుగా వుండిపోయాయో అవన్నీ నివృత్తి చేసుకుంటాడు.

దేవుడ్ని వెతికే వాడు, దేవుడు లేడు అనుకునేవాడు, చివరికి ఆ దేవుడు ఎవరో కాదు, నేనే ఆ దేవుడిని అన్న సంగతి తెలుసుకుంటాడు.

"అహం బ్రహ్మాస్మి" అని తెలుసుకుంటాడు, ఆశ్చర్యపోతాడు.


ప్రతి ఒక్కరు  ఈ సృష్టి రహస్యాన్ని తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. వేరు వేరు అనుకుంటూ ఈర్ష్య, అసూయ, ద్వేషం, కోపం, కక్షలు ఇటువంటివన్నీ పెంచుకోకూడదు.  తెలుసుకుంటే నీకంటే వేరుగా ఎవరూ లేరు.  చివరికి తెలుసుకోవల్సింది ఇదే.

వాడు నా చెప్పు చేతల్లో ఉండాలి, నా మాటే వినాలి అనుకుంటారు. వాళ్ళూ నువ్వు ఒకటే అయినప్పుడు నువ్వు వాళ్ళని తిడితే నిన్ను నువ్వు తిట్టుకున్నట్టే, వాళ్ళని అవమానిస్తే నిన్ను నువ్వు అవమానించుకున్నట్టే, వాళ్ళని నష్టపరిస్తే నిన్ను నువ్వు నష్టపరుచుకున్నట్టే. ఇది అర్థం చేసుకోకపోతే చాలా అజ్ఞానంలో ఉన్నట్టే లెక్క.

ఈ ధ్యాన మార్గంలోకి రాని వాళ్ళు అలాగే ప్రవర్తిస్తూ వుంటారు, అది వారికి సహజం. కాని ఇన్ని తెలుసుకుంటూ ఆ రకమైన ప్రవర్తన మనలో ఉంటే మనం ఇంకా ఎంతో ఎదుగుతాం. ఈ సృష్టి రహస్యం ఎవరైతే తెలుసుకుంటారో వారు అదృష్టవంతులు, వారికి ఇంక జన్మలు కూడా వుండవు.

**కర్మ ఫలం చెడ్డది కాదు, చేసే కర్మ చెడ్డది అయితే దాని ఫలితం మంచిది ఎలా అవుతుంది?**
**పనిలోని మంచి చెడ్డలు బట్టి కర్మ ఫలంలోని మంచి చెడ్డలు వుంటాయి.**

**– కులపతి గారు**




## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

**website address : www.tst.org.in**

**a)** తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు **Google Maps Location** తెలుసుకోవచ్చు.

**b)** తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు **PDF** రూపంలో కలవు. వాటిని ఉచితంగా **Download** చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

**c)** తటవర్తి దంపతుల సందేశాలు **Concept** వారీగా **YouTube Play lists** రూపంలో ఇవ్వడం జరిగింది.

**d)** తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

**e)** తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

**5.** భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించకముందే మరణించాలి- రూ.130/-
13) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
14) గీతాసందేశం - రూ.120/-
15) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) కర్మ సిద్ధాంతం - రూ.80/-
18) ధ్యానమంటే ? - రూ.80/-
19) త్రివిధాలు - రూ.80/-
20) ఉత్తమ పురుషుడు - రూ.80/-
21) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
22) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
23) జ్ఞాన జ్యోతి - రూ.70/-
24) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
25) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
26) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
27) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
28) బుద్ధుని సందేశాలు - రూ.70/-
29) భూతదయే దైవత్వం - రూ.70/-
30) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
31) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
32) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
33) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
34) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
35) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
36) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
37) అతీంద్రియ శక్తులు - రూ.60/-
38) ఆలోచించండి - రూ.60/-
39) నిర్వాణ మార్గం - రూ.60/-
40) ధ్యానులకు సూచనలు - రూ.60/-
41) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
42) సంకల్పమంటే? - రూ.50/-
43) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
44) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
45) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
46) మహాత్ముల సందేశాలు - రూ.40/-
47) సత్యం - రూ.40/-
48) చక్రాలు - రూ.40/-
49) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
50) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
51) మౌన ధ్యానం - రూ.40/-
52) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
53) శాకాహారమే మానవాహారం - రూ.15/-
54) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



# ధర్మ సూక్ష్మాలు

గురువు ఉపదేశం అంటే పరమార్థ మార్గం అంటే ఆత్మ మార్గానికి ప్రవేశం. దానికి తుచ్ఛమైన ఈ ఐహిక విషయాలకు ఎలాంటి సంబంధం లేదని శిష్యులకి తెలియదు. ఇలాంటి ఉపకారాలకై గురువును ఆశ్రయించడం చిన్నపిల్లల వ్యవహారం లాంటిది. అసలు అది పారమార్థిక లక్షణమే కాదు.

ఇక్కడ చాలామందికి సందేహం రావచ్చు. మా సమస్యలు పోనప్పుడు, కోరికలు నెరవేరనప్పుడు ఇంక మాకు గురువు ఎందుకు అని అనవచ్చు.

కానీ ఆధ్యాత్మిక మార్గంలో మీకు మీరుగా నిష్కామంగా ప్రయత్నిస్తే ఖచ్చితంగా సహాయం అందుతుంది, మార్గం సుగమం అవుతుంది. అంతేకానీ ఏ ప్రయత్నం చేయకుండా ఏమీ రాదు.

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

రూ.70/-